# భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించాలి




## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త

తెలంగాణ శ్రీశైలంగా విరాజిలుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రంగా చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి యేటా నిర్వహించే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండే కాకుండా


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 22, జనవరి 2023 16 పేజీలు




# సైబర్ క్రైం నివారణపై.. అవగాహన

నడిగూడెం, ప్రభాతవార్త : టెక్నాలజీ విస్తరిస్తున్న కొద్దీ ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటున్నారు. కంప్యూటర్ నెట్‌వర్క్‌తో కూడిన నేరాన్ని సైబర్ క్రైమ్‌గా పేర్కొంటారు. ఇంటర్‌నెట్ ఆధారంగా నేటి సమాజంలో సైబర్ క్రైమ్‌లు పెరిగిపోతున్న నేపధ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోలీసులు విద్యార్థులకు, యువతకు, గ్రామీణ, పట్టణప్రాంత ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు.

- సైబర్ క్రైమ్స్‌ను అరికట్టేందుకు చర్యలు
- డిగ్రీలో సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టు ప్రవేశపెట్టేందుకు నిర్ణయం
- పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అవగాహన సదస్సులు

గత కొంతకాలంగా సైబర్ క్రైమ్స్ పై అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నేరాలు జరిగే తీరు, నియంత్రణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగిస్తున్న కొందరు అనుకోని పరిస్థితుల్లో సైబర్ క్రైమ్స్‌కు గురవుతున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ క్రమంలోనే పోలీస్‌శాఖ సైబర్‌క్రైమ్స్‌ను అరికట్టేందుకుఅందుకు బాధ్యులైన


2 లో..








2 లో..


# మారని తల రాతలు

## గొల్లుమంటున్న గొల్ల, కురుమ కుటుంబాలు

## అందని ద్రాక్షలా సంక్షేమ పథకాలు

**గుండాల, ప్రభాతవార్త : తరాలు గడుస్తున్నా... నేతలు మారుతున్నా.. గొల్ల కురుమల గోస తీరకపోవడంతో వలస పక్షులుగా మారుతున్నారు. జీవాల పెంపకంపై జీవన పోరాటం సాగిస్తున్న గొర్రెలకాపరుల సంక్షేమాభివృద్ధిపై చట్ట సభల్లో గొంతు విప్పాల్సిన నేతలే ఊకదంపుడు ఉపన్యాసలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వెలువెత్తువున్నాయి. కరిసేటి పామును... మండె ఎండలను లెక్క చేయకుండా.. మడుగు మతుక్కుల్లోని మురికి నీటిని గుక్కెడు గుక్కెడు నీళ్లు తాగుతూ..దాహన్నీ తీర్చుకుంటూ కడు దుర్భర జీవితాలతో కాలం వెళ్లదీస్తున్న జీవాల పెంపకందారుల వ్యథ ఇది..**

వారసత్వంగా జీవాల పెంపకాన్ని గొల్ల కురుమలు కొనసాగిస్తున్నారు. దశాబ్దాలు గడుస్తున్న జీవాల పెంపకం దారుల కుటుంబాల తలరాతలు మారడంలేదు. ఈ కుటుంబాల సంక్షేమాభివృద్ధి కోసం ప్రభుత్వం కంటి తుడుపుగా అమలు చేసే పథకాలు సైతం రాజకీయ నేతల పైరవీల మధ్య దారి

# వెంకిర్యాలలో త్రిపుర రూరల్ లివిలి హుడ్ మిషన్ ప్రతినిధుల బృందం పర్యటన



బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం త్రిపుర రూరల్ లివిలిహుడ్ మిషన్ బృందం పర్యటించి స్త్రీ నిధి కార్యకలాపాలను పరిశీలించారు. బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో పర్యటించి స్త్రీ నిధి, స్వశక్తి సంగాల పనితీరుపై అధ్యయనం చేయడానికి తిరుచుర్ టిఆర్ఎల్ఎం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ దేపాయన్ గ్లోష్ నేతృత్వంలోని సభ్యుల బృందం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ మేంచు రమేష్, స్త్రీ నిధి సిబ్బంది వారికి స్త్రీ నిది కార్యకలాపాలు, వాటి విధానాలను సవి వరంగా వివరించారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా బ్యాంకుగా స్త్రీ నిధికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన నేపథ్యంలో


2లో...


# తాగుబోతులకు అడ్డాగా ప్రభుత్వ కార్యాలయాలు

దామరచర్ల జనవరి 21 ప్రభాతవార్త




సిబ్బంది పర్యవేక్షణ సక్రమంగా లేని ప్రభుత్వ కార్యాలయాలు చీకటి పడగానే తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయి. సమీపంలోనే రెండు వైన్స్‌లు ఉండటం... పోలీసులు గస్తీ లేకపోవడంతో తాగుబోతులు విచ్చలవిడిగా కార్యాలయాల ఎదురుగానే మందు, విందులతో ఖుషీ చేస్తూ నడిరోడ్డుపైనే ఖాళీ సీసాలను నిర్లక్ష్యంగా విసిరివేస్తున్న దారుణపరిస్థితి దామరచర్ల మండలకేంద్రంలో నెలకొంది.



# టిజియుజిసిఇటి వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రథమ సం.రం 2023 ప్రవేశాలకు గాను టిజియుజిసిఇటి పరీక్ష ద్వారా భర్తీ చేయనున్నారు. భువనగిరి ప్రాంతానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి టిజియుజిసిఇటి దరఖాస్తులు ప్రారంభం కాగా వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ ఎన్.రజిని, కళాశాల ప్రిన్సిపల్ కె.స్పందన, అద్యాపకులు తదితరులున్నారు.

# సైబర్ క్రైంనివారణపై అవగాహన

(మొదటి పేజీ తరువాయి..)

వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. రోజు రోజుకు కంప్యూటర్స్, మొబైల్స్ వినియోగం అధికమవడంతో ఉన్నత విద్యామండలి అధికారులు కూడా సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహనకల్పించే చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే డిగ్రీలో సైబర్ సెక్యూరిటి సబ్జెక్ట్‌ను ప్రవేశపెట్టేందుకు ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. రెగ్యులర్ డిగ్రీతోపాటు బి.ఫార్మసీ తదితర డిగ్రీ కోర్సులలో సైబర్ సెక్యూరిటిసబ్జెక్ట్‌ను 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకుంది. సైబర్ సెక్యూరిటీపై అవగాహనఉండకపోతే నష్టపోతారని ప్రభుత్వం కూడా ఆలోచించింది. ఈ నేపధ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి, హైద్రాబాద్‌లో పోలీస్, ఉస్మానియా యూనివర్సిటీ, జెఎన్‌టియు, ఐఐటికి చెందిన పలువురు నిపుణులతో ఒక కమిటిని కూడా ఏర్పాటు చేసింది. నిపుణుల అభిప్రాయాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి మొదటి సెమిస్టర్‌లో సైబర్ సెక్యూరిటీ సబ్జెక్ట్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తీర్మానించారు. ఈ సబ్జక్టుకు సంబంధించిన పుస్తకాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుభాష తోపాటు ఆంగ్లభాషలోకూడా ఈ పుస్తకాలను ముద్రించనున్నారు. ముందుగా వెబ్‌సైట్స్‌లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు ప్రారంభించారు. భవిష్యత్‌లో ఇంటర్నెట్, కంప్యూటర్ వినియోగం మరింత పెరగనుంది. ఈ క్రమం లో సైబర్ నేరాలు పెరగకుండా నియంత్రించాలంటే పలు రకాల చర్యలు తీసుకోక తప్పదు. ఇప్పటికే పోలీస్‌శాఖ అధికారులు సైబర్ నేరాల నియంత్రణలో నిమగ్నం కాగా మరోవైపు ఉన్నత విద్యామండలి కూడా డిగ్రీ కోర్సుల్లో సైబర్ నేరాలకు సంబంధించి ఒక సబ్జక్టును ప్రవేశపెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించనుంది. ముందు ముందు మరిన్ని శాఖలు కూడా భాగస్వామ్యమై సైబర్ నేరాల నిర్మూలనకు నూతన పద్ధతులను అమలు చేసే అవకాశాలు లేకపోలేదు. కంప్యూటర్‌యుగంలో జనం మోసపోకుండా, ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలంటే అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముందుగా విద్యార్థులు అవగాహన పెంపొందించుకుంటే గ్రామాల లో ప్రజలను నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చైతన్యపరిచే అవకాశం ఉంటుంది.

# భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)



ఇతర జిల్లాలనుండి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు ఆదేశించారు.ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.కళ్యాణ మండపం, కోనేరు, టాయిలెట్‌లను పరిశీలించి అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి తగు సూచనలు అందజేశారు. ఉత్సవాల సందర్భంగా పారిశుద్ధ్యం, త్రాగు నీరు, టాయిలెట్‌ల నిర్వహణపై సంబంధిత అధికారులతో చర్చించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని వెళలా అందుబాటులో ఉంటూ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు.ఈ నెల 29న ఆదివారం తెల్లవారుఝామున స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కొండపైన, కింద, జోన్లవారీగా పంచాయితీ రాజ్ శాఖ తగినంత సిబ్బందిని నియమించి పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అదే విధంగా వివిధ శాఖలకు త్రాగు నీటి పరంగా, టాయిలెట్‌ల నిర్వహణ తదితర అంశాలను ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఏవిధమైన లోటు పాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.పార్కింగ్‌ల వద్ద , బస్‌స్టాండ్ వద్ద, జి.పి.కార్యాలయం వద్ద, హోల్డింగ్ పాయింట్ల వద్ద కూడా తాత్కాలిక టాయిలెట్ల ఏర్పాటు చేయడంతో పాటు వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేయాలని, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్,పంచాయితీ రాజ్ శాఖ, విద్యుత్ శాఖ,ఎక్సైజ్ శాఖలు సమన్వయంగా అన్ని ఏర్పాట్లను చేయాలని అన్నారు.ఎక్సైజ్ శాఖ టీమ్‌లను ఏర్పాటు చేసి బెల్ట్‌షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణకు బందోబస్తు ఏర్పాటు చేయాలని, వైద్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపులు, అగ్నిమాపక శాఖ వారు అగ్నిమాపక వాహన , సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని , శాఖల వారీగా సమీక్షిస్తూ ఆయా శాఖలు చేపట్టవలసిన పనులపై సూచనలు జారీ చేశారు.సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ముఖ్యమైన శాఖల అధికారులు విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.అంతకు ముందు ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి గర్భాలయం లో ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులనను అందజేశారు.ఆయన వెంట అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్‌డిఓ జయచంద్ర రెడ్డి, డిఎస్‌పి నర్సింహ్మారెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డియం నాగేశ్వరరావు, డిపిఆర్‌ఓ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ముజీబుద్దీన్, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి, గృహనిర్మాణ పి.డి.రాజ్‌కుమార్, పంచాయితీ రాజ్ ఈఈ తిరుపతయ్య, ఆలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మారని తల రాతలు

(మొదటి పేజీ తరువాయి..)

నమ్ముకున్నా జీవాల పెంపకాన్ని వదలేక,కుటుంబ భారం మోయలేక జీవాల పెంపకం దారులు గొల్లుమంటున్నారు. జీవాల మేతకోసం వేల కిలోమీటర్ల దూరం వెళ్లీ వసల పక్షుల జీవన పోరాటం సాగిస్తుతున్నారు. గొర్రెల కాపరులు మేతకొసం నల్లగొండ,కరీంనగర్,ఖమ్మం,రంగారెడ్డి తదితర జిల్లాల్లోకి జీవాలను తోలుకపోయి బతుకు పోరాటం గడుపుతున్నారు. కారిసేటి పాముల, తేళ్ల బారి నుంచి రక్షించుకుని కంటికి రెప్పలా జీవాలను కాపాడుకుంటున్నారు. అడవి జీవనమే వారికి బతుకు పోరుకు దిక్కయింది. సంవత్సారాల తరబడి ఇంటి ముఖంచూడని కుటుంబాలు ఈ వృత్తిలో ఉన్నాయి. పొట్టకూటికోసం కడుపు చేత పట్టుకోని సుదూర ప్రాంతాలకు వెళ్లి పోరాటాన్ని కోనసాగిస్తున్న జీవాలకాపరుల సంక్షేమాన్ని దృష్టిలో గతపాలకవర్గాలు ఆగస్టు 1,1996న జివో నెంబర్ 1016, జూలై 9,1996న జారీచేసిన 559 జివోలను సైతం గాలికోదిలసిన పరిస్థితులు నెలకొనడంతో గొల్ల, కురుమలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జీవాల పెంపకం కొనసాగిస్తున్న కుటుంబాలు నిత్యం అనేక బెదిరింపులు,వేదింపులకు, చీత్కారాలకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.ఇదిలా ఉంటే జీవాలకాపరులు ఎటువంటి విపత్కరమైన పరిస్థితి తలెత్తి రోడ్డున పడ్డ పాలకుల నుంచి కనికరం కనిపించడంలేదని గొల్ల,కురుమల సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు. చిరుప్రాయం నుంచే జీవాల వృత్తిని నమ్ముకొని బతుకు పోరాటాన్ని కొనసాగిస్తున్న కుటుంబ సభ్యులు 50 ఏళ్లు నిండకుండనే కాళ్లు, చేతులు వంగి పోయి అడుగులు తీసిఅడుగులు వేయలేని పరిస్థితులు సైతం లేకపోలేదు. కనీసం రోడ్డు ప్రమాదంలో చనిపోయి రోడ్డున పడ్డ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సరియైన పరిహారం అందించిన దాఖాలాలు లేవని బాధితుల కుటుంబ సభ్యులు అవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇతర చేతివృత్తుల తరహాలో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి గోల్ల,కురుమలకు చేయూతనందించాల్సిన పాలక వర్గాలు సైతం ఓటుబ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నరే తప్ప వారి ప్రయోజనాలను కాపాడేందుకు ఎటువంటి ప్రత్యేక చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఉడుత రవీందర్ ఆరోపిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 30వేలకు పైగా ఈవృత్తిపై ఆధారపడి జీవన పోరాటం చేస్తున్నారు.ఇదిలా ఉంటే గొర్రెల పెంపకం అబివృద్ధి కార్యక్రమం కింద గొర్రెల పంపిణీ యూనిట్లు సైతం ఏడ్లు గడిచిపోతున్న నేటీకి అనేక మంది లబ్దిదారులకు గొర్రెలు అందాల్సి ఉంది. ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ బతుకుదెరువు కోసం అడవిలోనే గొర్రెల కాపరులకు దుర్బరజీవనం గడుపుతున్నారు.అనతి కాలంలోనే ఈ వృత్తిపై ఆధారపడ్డవారు తీవ్ర అనారోగ్యానికి గురై సరియైన వైద్యానికి నోచుకోక మృత్యువాతపడుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వారి సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పరిష్కారానికి నోచుకోవడం లేదు.కనీసం చనిపోయిన గొర్రెలకు అర్థిక సహాయం అందించే నాథుడే కరువయ్యారు.జీవాల మేతం కోసం ప్రభుత్వం పంచరాయి,పోరంబోకు భూములను కేటాయించాలని జివోలు విడుదల చేసిన అధికారుల నిరక్ష్యంతో అమలుకు నోచుకొవడం లేదు.



# వెంకిర్యాలలో త్రిపుర రూరల్ లివిలిహుడ్ మిషన్ ప్రతినిధుల బృందం పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)




ఆ రాష్ట్రంలో స్త్రీ నిధి మోడల్ సంస్థ ఏర్పాటుకై వారు మన రాష్ట్రంలో పర్యటించి స్త్రీ నిధి కార్యక్రమాలను క్షుణ్ణంగా అద్యయనం చేశారు. స్త్రీ నిధి రుణ మంజూరు విధానం, టాబ్ ద్వారా బయోమెట్రిక్, ఐరీష్ ద్వారా నిర్వహించే రుణ మదింపు, మన స్త్రీ నిధి మోబైల్ యాప్ పనితీరు, మహిళ సభ్యులకు, వాళ్ల కుటుంబ పెద్దకు సురక్ష బీమా, సిఆర్‌పిల సేవలు, ఫోన్‌పే ద్వారా రికవరీ చెల్లింపులు తదితర పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా తిరుచూర్ బృందం స్త్రీ నిధి పనితీరుపై తమ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి వారిని దర్శించుకుని తిరుగుయానం అయ్యారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి డిజిఎం మేంచు రమేష్, ఆర్‌ఎం రామకృష్ణ, మేనేజర్ వెంకట కృష్ణ, హైదయత్ అలీ, ఎపిఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డి, సిసి శ్రీలత, విఓఎలు బాలమణి,విజయలక్ష్మీ,భాగ్యలక్ష్మీ,మహిళ సంఘం ప్రతినిధులు తదితరులున్నారు.

# తాగుబోతులకు అడ్డాగా ప్రభుత్వ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి..)



వీర్లపాలెం రోడ్డులో మండల కార్యాలయాలతోపాటు ప్రాథమిక ఆస్పత్రి, బాలికల గురుకుల పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల ఉండగా రెండు వైన్స్‌లు కూడా సమీపంలోనే ఉండటంతో తాగుబోతులు రేయింబవళ్లు తేడా లేకుండా సమీప పరిసరాలతోపాటు చీకటి పడగానే సాక్షాత్తు కార్యాలయాల ఎదురుగానే అడ్డాలుగా మార్చుకుంటున్నారు. ఈ దారివెంట నిత్యం మహిళ ఉద్యోగులు,ఉపాధ్యాయునిలు, గురుకుల విద్యార్థినిలు, కాస్త చీకటి పడితే అటువైపు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితులునెలకొన్నాయి. మద్యం మత్తులో తాగుబోతులు మహిళలతోపాటు పొలం పనుల నిమిత్తం వెళ్లే రైతులతో కూడా అసభ్యంగా ప్రవర్తించి గొడవలు పడిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. సమీపంలోని విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు పగటిపూట వెళ్లాలంటేనే తాగుబోతులకు భయపడాల్సిన దుస్థితినెలకొంది. గతంలో స్థానిక వాడపల్లి పోలీసులు అడపాదడపా గస్తీ నిర్వహించేవారు. కానీ ఈ మద్యకాలంలో పోలీసుల గస్తీ లేకపోవడంతో బహిరంగ ప్రదేశాలలో ఉండే అడ్డాలు కాస్తా ఏకంగా కార్యాలయాల ముందుకే చేరాయి. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే కొద్దిరోజులలో మండల కార్యాలయాల్లోనే ఏకంగా తాగుబోతుల అడ్డాగా మారడంలో ఆశ్చర్యం లేదని ఉద్యోగినిలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### డాక్టర్ వడ్డేపల్లి రవి

నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:



నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి సైదులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, చేను లత అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి మృతుల కుటుంబాలను సందర్శించి వారి మరణానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూజుల వీరయ్య, కన్నెబోయిన వెంకటబిక్షం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దశరథ కొమ్ము యాగస్వామి, ఆవుల నరేస్, కొల్లిపాక సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం

ఆలేరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన వక్ఫ్ బోర్డు భూములను అనకృతం కాకుండా రక్షించాలని కోరుతూ ఆలేరు కొలనుపాక ముస్లిం అవాజ్ సంఘంల ఆధ్వర్యంలో శనివారం స్థానిక రహదారి బంగ్లా నుండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రజాదర్బాల్లో ఆలేరు ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646 1647 లోని 13 ఎకరాల 38 గుంటలు వక్ఫ్బోర్డు భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో ఈ భూమి విషయంలో హైకోర్డు తీర్పు వగ్ఫోర్డు అనుకూలంగా ఉన్నప్పటికి తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనివలన కోట్లాది రూపాయల విలువగల వక్ భూమి అన్యాక్రాంతమవుతుందని ఇట్టి విషయమై ఆలేరు ఎమ్మెల్యే స్పందించి భూమిని కాపాడాలని భూ కబ్జాలకు పాల్ప డుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆర్డీవో భూపాల్‌రెడ్డి ఫోన్లో మాట్లాడి ఇట్టి విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎంఏ ఎజాస్ ఆలేరు అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి సలీం, మాజీ ఎంపీటీసీ ఎండి బైనోద్దీన్, గ్రామ మస్జిద్ అద్యక్షులు సయ్యద్, మజర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు జూకంటి పౌలు, ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి బద్రుద్దీన్, ఎండి రఫీ, ఎండి అఖిల్, ఎండి గౌస్, ఎండి మహమ్మద్, పెరోజ్ రసూల్, ఎండీ ఖలీల్, కొలనుపాక గ్రామ ముస్లింలు మొహమ్మద్, ఉస్మాన్, ఎండి ఇమ్రాన్‌ఖాన్, సయ్యద్, అక్బర్, ఎండి పాషా, మహమ్మద్ ఉమర్, మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ నయీమ్, మహమ్మద్ రసూల్, ఇమ్రాన్, మహమ్మద్ సమీర్‌గౌస్, పాషా, అన్వర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## కందగట్ల పాఠశాలలో స్వపరిపాలన

ఆత్మకూర్ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కందగట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. 5గురు విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేశాదారణతోఓ విదులు నిర్వర్తించారు. శృతి, శరణ్య, స్పందన, రమ్య, స్రవంతిలు అది కారులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్‌లు పంపిణీ

ఆత్మకూర్ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గట్టికల్ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి విద్యార్థిని చిన్నారి బండగొర్ల భవ్యశ్రీ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి కీశే బండగొర్ల సుధాకర్ జ్ఞాపకార్థం శనివారం పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరుపారాణి, ఉపాధ్యాయులు రంగా జగన్, చిన్నారి తల్లి బండగొర్ల సుమలత తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శివ స్వాముల సన్నిదానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు ఎస్ఎస్ఆర్‌వై బిల్డర్స్ సహకారంతో సమకూర్చిన అన్నదానంను చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన పోషకులు సుబ్రమాణ్యం, సురేందర్‌బాబు, రాములు, యాకుబ్, శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నరసింహా, శ్రీరాములు, తోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం, కృష్ణ, స్వామిదాసు తదితరులున్నారు.

## పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం టాలెంట్ టెస్ట్

నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:



పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. నాగారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ చిత్రాలేఖన పోటీ నిర్వహించి కడియం సోమక్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిల్లలు పరీక్షల విషయంలో భయం పోగొట్టేందుకు ఒక పుస్తకం తయారు చేసి దేశవ్యాప్తంగా అన్ని బాషలలో విడుదల చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అనంతుల సోమేష్, మగదొడ్ల రమేష్, కిరణ్, మేడబోయిన యాదగిరి, దీన్ దయాల్, ప్రధానోపాద్యాయులు పలస వెంకన్న, ఉపాధ్యాయులు సోమాచారి, రఫీ, నవీన్, శ్యాంసుందర్‌రెడ్డి, రఘు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు షాదిఖానా వినియోగించాలి: సంతోష్

ఆలేరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:



పేద ప్రజలకు షాదీ ఖానా వినియోగించాలని ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగే ప్రజా దర్బాల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉంచే షాదీఖానను పేరు మర్చివై ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌గా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు వినియోగించుకొని వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని పేద ముస్లిం మైనార్టీ ప్రజలకు న్యాయం డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, కుతటి అంజన్‌కుమార్, ముద్దికొండ శ్రీకాంత్, కటకం బాలరాజు, సంతోష్, వినయ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

మద్దిరాల, జనవరి 21, ప్రభాతవార్త:



అధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసబ్య సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతిని సమయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు సమితి అధ్యక్షులు ఎస్ఏ రజాక్, మండల సర్పంచుల పోరం అద్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరాంరెడ్డి, తాశీల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సరోజ, మూవీ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియూ జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలి

తుంగతుర్తి, జనవరి 21, ప్రభాతవార్త:

సంక్షేమ పథకాలు అమలుకై తిరుమలగిరి పట్టణంలో ఫిబ్రవరి 1న జరిగే జిల్లా కార్మిక సదస్సును జయపద్రం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఈర్జాల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సదస్సు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. జిల్లా కార్మిక సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు కరుణాకర్, వేర్పుల యాదగిరి, బొంకురి కృష్ణ, పరశురాం, అందే బిక్షం, మహేస్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షపై చర్చ ను జయప్రదం చేయండి



*వలిగొండ ప్రభాతవార్త:*

ప్రధాని నరేంద్రమోడి 2018 నుండి పరీక్షల సమయంలో విద్యార్ధులకు పరిక్షపై చర్చ కార్యక్రమం చేపట్టారు. పరీక్షపై చర్చ కార్యక్రమం ఈనెల 23న ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు పోలీస్ స్టేషన్ చౌరస్థా వద్ద ఉన్న సీఎన్‌రెడ్డి కాంప్లేక్స్‌లో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందించి ప్రతి స్కూల్ నుండి 10 మంది విద్యార్ధులకు తగ్గకుండా పరీక్షపై చర్చ కార్యక్రమానికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు దంతూరి సత్తయ్య రాచకోం కృష్ణ, బిక్షపతి తదదితరులు పాల్గొన్నారు.

## భీమలింగం కాలువలో గుర్రపు డెక్క ఆకు తొలగింపు



*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరు అందించే భీమలింగం కాలువలో గుర్రపు డెక్క ఆకు, కంపచెట్లు పేరుకు పోవడంతో నీరు ప్రవహించక పోవడంతో రైతులు పంటలు పండించు కోవాలని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి తన సొంత నిదులతో కాలువ శుభ్రం చేస్తుండంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేసి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నావాల్లగూడెం పనులు చేస్తుండగా ఆగ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెడీ నర్సింహ, ఉద్దగిరి భాస్కర్, మెడె రాములు, అంజయ్య, రేగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బట్రాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రాజ్



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

బట్రాజ్‌ల సంఘం జిల్లా ఎన్నికను శనివారం భువనగిరిలోని ఎస్వీ హోటల్లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతి కంఠం పూర్ణచందర్‌రాజు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్య క్షునిగా తుర్కపల్లి మండలానికి చెందిన దేవరాజు సంపత్‌రాజు, ఉపాధ్య క్షులు దేవరాజు నాగేశ్వరరావు,కాలువకొలను సతీష్‌రాజు, ప్రధాన కార్యదర్శి భాస్కరుని ఉదయ్‌రాజ్, సహాయ కార్యదర్శిలు ప్రతికంఠం గౌతమ్ రాజ్, బిరుదరాజు కృష్ణంరాజు, కోశాధికారి బిరుదరాజు రామరాజు, కార్యవర్గ సభ్యులు బిరుదరాజు శైలజ, ప్రతికంఠం శాంతన్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

*మరిపెడ, జనవరి 21, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాల్టి కేంద్రంలో పార్టీ కార్యవర్గ సమావేశం మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మరిపెడ, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో ఉన్న గిరిజనులకు మెరుగైన వైద్యం కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్తితి ఏర్పడిందన్నారు. మున్సిపాలిటీలో సుమారు 20 వేల జనాభా ఉన్నందున తప్పనిసరిగా వంద పడకల ఆసుపత్రి అవసరం ఉందన్నారు. డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని కోరారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్‌లు కోరారు. శనివారం తుర్కపల్లి మండలం బాబులానాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని, అద్దాలు, మందులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచ్ మాలోతు రమేష్‌నాయక్, ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటరన నర్సింహులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, బానోతు భాస్కర్‌నాయక్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో తుర్కపల్లి యువత ఆదర్శం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ములుగు మండలం లక్ష్మక్కపల్లిలో గల ఆర్వీఎం హాస్పిటల్‌లో ఒక వ్యాధిగ్రస్తుడికి శుక్రవారం బి పాజిటివ్ రక్తం అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఉండడంతో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజు గౌడ్ రక్తదానం చేశారు. శనివారం ఆర్వీఎం హాస్పిటల్‌లో ఓ పాజిటివ్ గ్రూపు రక్తం అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఉండడంతో మండల కేంద్రానికి చెందిన తరుణి శ్రీహరి రక్తదానం చేశారు. యశోద హాస్పిటల్‌లో ఏ పాజిటివన రక్తం అత్యవసరం అని తెలిసి మండల కేంద్రానికి చెందిన పత్తిపాటి సునీల్ రక్తదానం చేశారు. మండల కేంద్రానికి చెందిన యువత రక్తదానం చేయడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రామాలయంలో అన్నదాన కార్యక్రమం



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లిలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తిప్పారం నాగేష్, భవాని దంపతులకు కుమార్తె జన్మదిన సందర్భంగా 25 కిలోల బియ్యం, రూ.500, జూపల్లి గణేష్ 5 కిలోల పెరుగు బకెట్ అన్నదానానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మీనారాయణ, అమర్, కళాసికం జగదీష్, భాను, తిప్పారం బ్రహ్మచారి, ఆకుల సిద్ధులు, పాపుడాల మని, పెండెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమం

*బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని గ్రామాలలో ఎన్ఆర్ఐ భాగం రాకేస్ చేసే సేవలకు ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు సన్మాన కార్యక్రమంలో ఆళ్ళపాడు గ్రామ ప్రజలు, గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన పోట్ల పింజర గోపిలు పాల్గొన్నారు.

## మండలానికి ఏఈని నియమించాలి



*తిరుమలగిరి సాగర్, జనవరి 21, ప్రభాతవార:*

తిరుమలగిరి సాగర్ మండలానికి ఏఈని నియమించాలని యల్లాపురంతండా ఎస్ఎంసీ చైర్మన్ కొర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అయన జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభించి ఎనిమిది నెలలవుతున్నా తిరుమలగిరి సాగర్ మండలంలోని పాఠశాలల్లో పని చేసిన పనులకు ఎంబీలు చేయడానికి ఏఈలు లేక పాఠశాలల చైర్మన్లు చేసిన పనులకు డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మండలంలో రెండు మోడల్ స్కూళ్ల కింద ఎంపిక చేశారని, అ స్కూళ్ల పనులు కూడా నిలిచిపోయాయన్నారు. పక్క మండలంలో కరెంట్, మైనర్, మేజర్ పనులు పూర్తి అయ్యాయని,అ మండలంలో ఏఈలు అందుబాటులో ఉన్నారని తెలిపారు. తిరుమలగిరి మండలంలో ఏఈలను నియమించి, మన ఊరు మనబడి పనులను చేయించడంలో కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం



*బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :*

బోనకల్ మండల కేంద్రంలోఇన కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో మధిర ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం బాలికలకు వారి హక్కులు, చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏసీడీపీవో వీరభద్రమ్మ మాట్లాడుతూ.... 6వ తరగతి నుండి ఇంటర్ వరకు గల బాలికలకు బాల్యవివాహాలు, సంపూర్ణ సమతుల్య ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత, చదువు, మానవ అక్రమ రవాణా, మంచి అలవాట్లు అలవర్చుకోవడం వంటి అంశాల గురించి వివరించారు. అదే విధంగా చైల్ట్ హెల్స్ లైన్ నెంబర్లు 1098, 112, 181గూర్చి బాలికలకు అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ప్రతి నెల మూడో శనివారం స్వరక్ష డేను నిర్వహిస్తున్నామని తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్ బాఆధితులు 100, మహిళా హెల్ప్‌లైన్ 181, మహిళా కమిషన్ వాట్సప్ నెంబర్ 9490555533, 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమలవాహిని, మిషన్ శక్తి కో ఆర్డినేటర్లు పి ప్రమీల, ఎస్డీ సమ్రిన్, ఏసీడీపీవో వీరభద్రమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు శిరీష, నాగమణి, ఆశాలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

*బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :*

బోనకల్ మండల పరిధిలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సమావేశంలో సీఎంవో రాజశేఖర్, మండల నోడల్ అధికారి బి చలపతి, చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాలలో సందర్శించారు. సీఎంవో రాజశేఖర్ విద్యార్థుల ప్రగతిని పరిశీలించి అభినందించారు. అనంతరం విద్యార్ధుల తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఏడునూతల రామకోటేశ్వరరావు దంపతులు తరగతిలో ప్రతిభ కనబపరచిన విద్యారుధ్రలకు బహుమతి నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై సుబ్బారావు, పాఠశాల ఎస్ఎంసీ వైస్ చైర్మన్ కవిత, ఎంపీటీసీ రాజ్యలక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు ఎం కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు డి అనిత, విద్యార్ధుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో మెగా పశు వైద్యశిబిరం

మఠంపల్లి జనవరి 21 ప్రభాతవార్త




మై హోం సిమెంట్స్ యాజమాన్యం, సూర్యపేట జిల్లా వైద్య, పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డి.శ్రీనివాసరావు, మైహోం సిమెంట్ పరిశ్రమ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కృష్ణవేణి నరేష్‌లు ప్రారంభించారు. ఈ పశువైద్య శిబిరంలో ఎదకురాని, గర్భకోశ సమస్యలున్న పశువులకు చికిత్సనందించారు. దూడలకు నట్టల నివారణ మందులు, గొర్రెలకు,పెంపుడు జంతువులకు వ్యాక్సిన్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 367 గేదెలు, ఆవులు, 2,929 గొర్రెలు, మేకలకు పెంపుడు జంతువులకువ్యాక్సిన్ అందించి చికిత్స చేయించారు. ఈ సందర్భంగా జిల్లాపశువైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమల ప్రోత్సహంతో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఇట్టి శిబిరాల ద్వారా గ్రామాలలోని పశు సంపదకు లాభం కలుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమై హోం జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, అడ్వయిజర్ జగన్నాధరావు, పశు సంవర్ధకశాఖ వైద్యాధికారులు సుస్మిత, ఉషారాణి, శంకర్, శ్రీనివాసరెడ్డి, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎస్.లింగోటంలో వృద్దులకు ఉచిత దంతవైద్య శిబిరం

చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో హెల్ప్ ఏజ్ ఇండియా, మైండ్ ట్రీ వారి సహకారంతో సమీప గ్రామాల్లోని వయో వృద్దుల కోసం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్దులకు కావాల్సిన దంతవైద్య చికిత్సలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి కొత్త పళ్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఏజ్ ఇండియా ఎపి, తెలంగాణ లైన్ మేనేజర్ స్టాన్లీ ఒగూరి, మైండ్ ట్రీ వాలంటీర్స్, సర్పంచ ఆకుల సునిత శ్రీకాంత్, ఉప సర్పంచ గంగాపురం గంగాధర్, హెల్ప్ ఏజ్ ఇండియా చౌటుప్పల్ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వేణు, డా॥సందీప్, నాగరాజు, వెంకన్న, రాజు తదితరులున్నారు.

## దరఖాస్తుల అహ్వానం

త్రిపురారం, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బూర్గు నిర్మల తెలిపారు. శనివారం స్థానికంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాలల సొసైటి ఆధ్వర్యంలో 6వ తరగతి 100 సీట్లకు గాను 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు వచ్చే నెల 15లోగా సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

నడిగూడెం, జనవరి 21 ప్రభాతవార్త

ఉపాధి కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు ప్రారంభం కానున్నందున 200 రోజుల పనిదినాలు కల్పిస్తే ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీ పనులు లేక వలసలు పోతున్నారన్నారు. రోజు వారి వేతనం రూ.600లకు పెంచాలన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీఓను సవరించాలన్నారు.

## దేశాభివృద్ధి సమగ్రతపై అవగాహన

మిర్యాలగూడ అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త



పరీక్ష మే చర్చలో భాగంగా శనివారం దేశాభివృద్ధిలో ప్రధానిమోదీ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బిజెపి మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని కెవిఎస్ కళాశాల, ఎస్‌పిఆర్ పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భావిభారత పౌరులు దేశాభివృద్ధి సమగ్రతపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమా, యామిని వెంకటేశ్వర్లు, నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రతన్‌సింగ్‌నాయక్, రేపాల పురుషోత్తంరెడ్డి, కొండేటి సరిత, చిలుకూరి శ్యామ్, బంటు గిరి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం : చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ క్రైం, జనవరి 21 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో చేపడుతున్న మీల్స్ ఆన్ వీల్స్ 74వ రోజు కార్యక్రమాన్ని శనివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో రోగు సహాయలకు 74 రోజులుగా ఉచిత అల్పాహారం అందిస్తున్న రీజియన్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ సంకల్పం అదర్శనీయమన్నారు. అదే విధంగా ఈవేస్ట్ సేకరణకు లయన్స్‌క్లబ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. వాడని ఎలక్ట్రానిక్ పరికరాలు అందిస్తే రీసైకిల్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు గూడూరు శ్రీనివాస్, మఠం పరమేశ్వర్, సభ్యులు ఖాదర్,లింగయ్య, భాగ్యలక్ష్మి, మురహరి, కోల సైదులుముదిరాజ్, బీఎం నాయుడు, సత్యనారాయణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల బారిపడిన ఫోటో గ్రాఫర్స్‌కు ఆర్థిక సాయం

మిర్యాలగూడ క్రైం, జనవరి 21 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల బారినపడి చికిత్స పొందుతున్న ఫోటో గ్రాఫర్లకు శనివారం మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సహకారంతో అనారోగ్యంతో మృతి చెందిన బంటు అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులకు రూ.25వేలు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన మనీష్‌కు రూ.25వేలు, యాకూబ్‌కు రూ.15వేల చొప్పున నగదు అందజేశారు. రాష్ట్ర యూనియన్ కుటుంబ భరోసా పథకం కింద రూ.20వేలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు సిరిమల్లె వెంకన్న గౌడ్, పందిరి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి ఎలియాస్,ఫోటోగ్రాఫర్లు వసంతచారి, రాజశేఖర్, నక్కా శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, గంధం నాగరాజు, నాగార్జున, సాయి, సైదారాజు, సైదులు, మనోహర్, పురం జాను, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం తొలగించారంటూ మహిళ ఆత్మహత్యయత్నం

కోదాడరూరల్ జనవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆస్పత్రినందు ఉద్యోగం తొలగించడంతో కోదాడ పట్టణానికి చెందిన కంకణాల ఉష మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ శనివారం ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించి సూపరిండెంట్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. కుటుంబసభ్యులకు మద్దతుగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగనపుల ముత్యాలు,సామాజిక కార్యకర్త కుదరవల్లి బసవయ్య మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి 30పడకలు ఉండగాఇపుడు 15 పడకల హాస్పటల్ చేసామంటూ సూపరిండెంట్ ప్రకటించడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్‌విభాగ ంలో పని చేస్తున్న ముగ్గురు ఉద్యోగులను తొలగించారని దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉన్న పలానా ఉద్యోగం తొలగిస్తే ఈ ఉద్యోగం మీదనే ఆదారపడిన కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. 30 పడకలు ఉన్నదానిని 15 పడకల ఆస్పత్రిగా మార్చడం సిగ్గు చేటన్నారు. వెంటనే స్పందించి ఉద్యోగంనుండి తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వ్యక్తి అదృశ్యం

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 21 ప్రభాతవార్త



మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దగ్గుపాటి నరేష్ తండ్రి వెంకయ్య (30) అను అతను ఈనెల 19న ఉదయం 7 గంటలకు మై హోం సిమెంట్ ఫ్యాక్టరికి వెళుతున్నానని ఇంటిలో చెప్పి బండి వేసుకొని పోయాడు. ఇప్పటి వరకు ఇంటికి రాలేదని భార్య దగ్గుపాటి మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## ప్రధాన కార్యదర్శిగా కేసాని వెంకన్నగౌడ్ నియామకం

మోతె, జనవరి 21, ప్రభాతవార్త:



మండల గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శిగా మామిళ్లగూడెం గ్రామానికి చెందిన కేశాని వెంకన్న గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యేలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగోని శ్రీనివాస్ గౌడ్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మోతె మండల అధ్యక్షులు మామిడి సీతారాములుగౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో గౌడ సంఘం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకంకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండల అధ్యక్షులు కుమారుడి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సోమగాని సోమేష్‌గౌడ్, బత్తిని వెంకటేశం గౌడ్, రావర్తి పుల్లయ్యగౌడ్, చింతలపాటి రవి, నకిరేకంటి మల్లయ్యగౌడ్, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను అదుకోవాలి

నడిగూడెం, జనవరి 21 ప్రభాతవార్త

మద్దతు ధర లభించక పత్తిరైతులు నష్టపోయినందున ప్రభుత్వం వెంటనే అదుకోవాలని మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దొంతగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అరుగాలం శ్రమించి పత్తిపంటను పండించగా క్వింటాకు రూ.7వేలు మాత్రమే చెల్లిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పత్తిని రైతులు ఇండ్లల్లో నిల్వ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రోజు రోజుకు మద్దతు ధర తగ్గుతుండడంతో పెట్టి పెట్టుబడి రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు మద్దతు ధర కల్పించి అదుకోవాలన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదానం

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త

వర్షాలతో సంబంధం లేకుండా చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామిని దర్శించుకోడానికి అనేక ప్రాంతాలనుండి వచ్చే భక్తులందరికీ అన్నదానం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న యల్లారెడ్డిగూడెం వాసవీ కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదానసత్రం ట్రస్ట్ మరియు వృద్దాశ్రమం వారి ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి నెల భక్తులకు అన్నదానం చేయడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందని, దాత సహకారంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు రంగ శేఖర్ , గౌరవ అధ్యక్షులు మీలా సోమయ్య మరియు ట్రస్ట్ సభ్యులు అన్నారు.

# ఏడిసి చార్జీల మోతపై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**-- ఏసిడి చార్జీలను రద్దు చేయకపోతే కేసీఆర్ మూల్యం చెల్లించుకోక తప్పదు**
**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

విద్యుత్ వినియోగదారులపై మోపిన ఏసిడి చార్జీలు తగ్గించకపోతే సిఎం కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన కరెంటు (ఏసిడి) అడిషన్ కన్సెప్షన్ డిపాజిట్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి శ్రేణులు జమ్మికుంటలో రాస్తారోకో చేసి, అనంతరం విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా



ఉన్నదని, రైతాంగానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వకపోగా, ప్రజల మీద భారం పడే విధంగా గతంలో మీటర్ కేటగిరీ చార్జీ వసూలు చేశారని, అధికారంగా విద్యుత్ చార్జీలు పెంచారని మండిపడ్డారు. సంవత్సరం గడవక ముందే మళ్ళీ ఏసిడి చార్జీల పేరిట ప్రజలపై పెనుభారం మోపడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి చార్జీల పేరిట చేస్తున్న వసూళ్ళను ఆపివేసి, వాటిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి సంపత్ రావు, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కళ్ళెం సత్యనారాయణ రెడ్డి, కోరె రవీందర్, వల్లపు రవి, అరెల్లి శ్రీనివాస్, దొంతుల రాజ్‌కుమార్, అప్పు మధు యాదవ్, మోతె స్వామి, స్వరూప, రాజు, తిరుపతి రెడ్డి, ఠాగూర్ రాకేష్, సమ్మయ్య, రాజు, శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, కైలాస కోటి గణేష్, శ్రీపాల్, రవి కుమార్, నిరూప రాణి, రంజాన్, సునీల్, రవి, శ్రీనివాస్, పరుశురాం, ప్రశాంత్, శ్రీనివాస్, వెంకటస్వామి, అనిల్, రజియా, రామస్వామి, రాజేందర్, పవన్, రాజు, గోపి, శివ, తిరుపతి, అన్నపూర్ణ, విజయ్, సంజీవ రెడ్డి, సదయ్య, తిరుపతి రెడ్డి, కుమార్, రాజేష్, కిరణ్, మహేందర్, సుధాకర్, ప్రవీణ్, స్వరూప, విజయ్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఒక లక్ష ప్రమాద భీమా చెక్కు పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడైన సిరిసెట్టి సంతోష్ కుటుంబసభ్యులకు 1 లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేశారు. సిరిసెట్టి సంతోష్ ఒక ప్రమాదంలో మరణించారు. మృతునికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గత ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అతని భార్య అయిన సిరిసెట్టి కోమల కు లక్షల రూపాయల చెక్కును జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి, బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బండి రాజేశ్వరి మాట్లాడుతూ.... ఖాతాదారులకు కనీస డిపాజిట్‌తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ మాట్లాడుతూ.... వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 3400 తో రుణాలను అందిస్తున్నారని, జమ్మికుంట పరిసర గ్రామాలలో 21 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంక్ లావాదేవీలను నిర్వహించు కోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావాల్సిన ఫోటో, జిరాక్స్‌ను బ్యాంక్ యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపా రస్థులకు వ్యాపార వృద్ధికై రుణాలను అందిస్తున్నామని వినియోగ దారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నిత్యం వాస్తవాలను ప్రచురిస్తున్న పత్రిక " వార్త దిన పత్రిక "

**-- ఎస్ఐ మహేందర్ యాదవ్**

ఓదెల, ప్రభాత వార్త:



నిత్యం నిజాలను, వాస్తవాలను ప్రచురిస్తున్న పత్రిక " వార్త దిన పత్రిక " అని ఎస్ఐ మహేందర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం వార్త దినపత్రిక 2023 క్యాలెండర్ ను ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో వార్త దినపత్రిక విలేఖరి చెరుకు శంకరయ్య ఆధ్వర్యంలో వార్త జాతీయ దిన పత్రిక 2023 క్యాలెండర్‌ను ఎస్ఐ మహేందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... వాస్తవికతకు నిదర్శనంగా వార్త పత్రిక ఉంటున్నారు. సైద్ధాంతిక విలువలతో ముందుకు వెళ్తుందని, శ్రామికులు, సామాన్యుల పక్షాన నిలిచిన వార్త పత్రిక వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం కృషి చేస్తున్న వార్త పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసిడి బిల్లుల వసూళ్ళను రద్దు చేయాలి

**-- బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



గృహ వినియోగదారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న ఏసిడి బిల్లులను రద్దు చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. ముందస్తు వినియోగం దరావత్తు పేరిట వసూళ్ళను రద్దు చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నుస్తులాపూర్ సబ్ స్టేషన్ వద్ద శనివారం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... ఇష్టమొచ్చిన రీతిలో చార్జీలను పెంచుతూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఏసిడి పేరుతో రెట్టింపు చార్జీలను వసూలు చేస్తూ ప్రజలపై అదనపు భారం మోపుతుందని అన్నారు. అవగాహన లేని వారితో విద్యుత్ బిల్లులను నమోదు చేస్తున్నారని దీంతో కూడా వినియోగదారులపై అనవసరమైన భారం పడుతుందని అన్నారు. బిల్లుల వసూళ్ళను రద్దు చేయాలని కోరుతూ నుస్తులాపూర్ ఏఈకి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. సబ్ స్టేషన్ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని తెలుసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్ఎండి ఎస్ఐ నజీమోద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఓబిసి మోర్చాజిల్లా అధికార ప్రతినిధి తాళ్ళపల్లి రాజు గౌడ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వరాచారి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య, పల్లె శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, మహేష్, రాజు, సంపత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏసిడి చార్జీల వసూళ్లపై బిజెపి నిరసన

మల్యాల, ప్రభాత వార్త:

అధిక విద్యుత్ చార్జీలతో పాటు ఏసిడిల పేరుతో పేద ప్రజల పై భారం మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిరసన శనివారం బిజెపి నాయకులు కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో నిరసన నిర్వహించారు. ఏసిడి చార్జీల పేరుతో అధిక భారం మోపుతున్నారని, 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెబుతూనే మరోవైపు డొమెస్టిక్ వినియోగదారులపై ఏసిడిల పేరుతో చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. అనంతరం మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మెన్ లావణ్యకు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల మున్సిపాల్ చైర్మెన్ అన్నం లావణ్యను చిన్ననాటి స్నేహితురాళ్ల శనివారం హైదరాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో ఆత్మీయంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. చిన్ననాటి రోజుల్లో చేసిన అల్లర్లను, మధుర జ్ఞాపకాలను, బాధలను, ఆనందాలను పంచుకొని ఆనందంగా గడిపి, ఒకరికి ఒకరు తోడుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు మంజుల, హరిత, మీనా, వందన, స్వాతి, అరుణశ్రీ, శారద, లత, వాణి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా నాలుగేళ్ల పాలనలో సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:

మండలంలోని నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ పంచాయతీ పాలక వర్గం విజయవంతంగా నాలుగేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను శాలువాలు కప్పి సన్మానించారు. వివరాల్లోకి వెళ్తే... నాగేపల్లి గ్రామ సర్పంచ్‌గా ఓదెలు బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా గ్రామాభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనతోపాటు పాలక వర్గంను బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

## బిఎస్‌పి జిల్లా నేతకు మందకొమురమ్మ కాలనీవాసుల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



మంద కొమురమ్మ కాలనీ వాసుల న్యాయమైన పోరా టానికి అండగా నిల వాలని కోరుతూ బిఎస్‌పి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఇరికిల్ల రాజ నర్స య్యకు కాలనీవాసులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యంతో, ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలే, ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాసపల్లి రవి కుమార్, కాలనీవాసులు రెంటాల రాధా, ఆవునూరి గౌరీ, కొండ్ర అరుణ, సరోజన, అంజలి, అర్చన, నర్సమ్మ, సుగుణ, దేవమ్మ, పద్మ, సుజాత, సారమ్మ, శనిగరపు పోల్, మారుమూళ్ల కుమార్, క్రిష్ణ, మాతంగికుమార్, కరుణాకర్, ఈర్ల రవి తదితరులున్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటి ఎన్నిక

చింతపల్లి,21జనవరి,ప్రభాతవార్త: దేవరకొండ మాజి శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అంగిరేకుల నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తక్కవర్కింగ్ ప్రెసిడెంట్‌గా తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి నర్సిరెడ్డి, చింతపల్లికి చెందిన కసారపు శ్రీనివాస్, కోశాధికారిగా గడియగౌరారం గ్రామానికి చెందిన గునమోని కొండల్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తీదేడు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శులుగా రవీందర్‌గౌడ్, జంగిటి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శ్రీరామదాసు వెంకటాచారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా



కురుమేటి కృష్ణయ్య, బిసిసెల్ మండల అధ్యక్షుడుగా మూడిగస్ మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సునీతలను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అంగిరేకుల నాగ భూషణం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి బాలు నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కారన్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.బిఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, నాయిని మాధవరెడ్డి, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్యగౌడ్, ఎంపిపి యాచారం యాదయ్యగౌడ్, మాజి జెడ్‌పిటిసి జటావత్ హరినాయక్, కోఆప్షన్ సభ్యులు జాంగిర్, సింగిల్‌విండో చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్ చైర్మన్ నల్ల సుదాకర్‌రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి . సింగిల్‌విండో డైరెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణి

కేతేపల్లి,21జనవరి,ప్రభాతవార్త:



లయన్స్‌క్లబ్ ఆఫ్‌నకిరేకల్ డిస్ట్రిక్ 320ఈ ఆధ్వర్యంలో శనివారం కేతపల్లి గ్రామంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 40మంది 10వ తరగతి విద్యార్థులకు క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్ శెట్టి,మారిడి ప్రేమల సహకారంతో ఆల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందాల వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, యన్నం శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు యనాల నర్సిరెడ్డి, గోవర్ధన , ఉమా, శ్రీలత, శ్రీనివాస్‌రెడ్డి,నాగమణి, క్లబ్ ప్రాథమిక సభ్యులు హాజరయ్యారు.

## జాతీయ బాలికా దినోత్సవం

కేతేపల్లి,21జనవరి,ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని కొర్ల పహడ్ ప్రైమరీ స్కూల్, గుడివాడ హైస్కూల్, కాసానిగోడు హైస్కూలల్లో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లల అక్రమ రవాణా, లింగవివక్షత, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ శ్రవణ, హెచ్ఎం , పాఠశాల టీచర్స్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, కాసానిగోడు హెచ్ఎం పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు ఇందిర, సైదమ్మ, విజయ, సునీత, జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

నాంపల్లి,21జనవరి, ప్రభాతవార్త:



విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రిటైర్డ్ కళాశాల ప్రిన్సిపాల్ రాంశెట్టి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన , ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనపరిచినవారికి బహుమతులు అందజేసి అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో అధ్యాపకులకు సహకరిస్తూ చదవాలని అన్నారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యాక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి శ్రీహరి, అధ్యాపకులు వెంకన్న, రజనీకాంత్, శ్రీనివాసులు, ముత్యాలు, ప్రసన్న, సంపత్ , శిరీష, కృషణ, సైదులు ,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించడంలో విఫలం


ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నుండి రైతుల పంటపొలాలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇంచార్జి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో శనివారం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ గండిపడడం వల్ల దానిని మరమత్తులు చేయడంలో స్థానిక శాసనసభ్యులు నిర్లక్ష్యంతో జాప్యం జరుగుతుందని అన్నారు.10 రోజుల్లో నీరు అందించకుంటే పంటలు ఎండిపోతాయని అన్నారు.వెంటనే పనులు పూర్తి చేయించి నీరు అందించాలని డిమాండ్ చేశారు.ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పాద్దర్టి నాయకులు రామిడి రాజిరెడ్డి,దుబ్బాసి బుచ్చన్న,రేండ్ల రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు..

## మైనారిటీ కార్పొరేషన్ స్కీం వద్దంటూ బహిష్కరణ

రాజాపేట, జనవరి 21, ప్రభాతవార్త:



మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అయ్యే పథకాన్ని తమకు వద్దంటూ రాజాపేట మండలం మైనారిటీలు బహిష్కరిస్తూ ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డికి లిఖితపూర్వకంగా శనివారం పిర్యాదు చేశారు. జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఆదేశాల మేరకు శనివారం రాజాపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన దరఖాస్తు చేసుకున్న మైనార్టీలతో రాజాపేటలోని ఎస్‌బిఐ, ఏపీజీవీబీ బ్యాంకు అధికారులు లబ్దిదారిని ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 52 మంది 15 గ్రామాల నుండి మైనారిటీలు పథకం మంజూరు కోసం దరఖాస్తు చేసుకోగా 15 మంది గైర్హాజరు కావడం మిగిలిన 37 మంది ఇటర్వ్యూకు హాజరయ్యారు. ముక్తకంఠంలో విభేదించి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో ఒక యూనిట్ మంజూరిపై విభేదించారు. అనంతరం ఎంపీడీవోకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ మైనారిటీ లందరూ లిఖితపూర్వకంగా పిర్యాదు చేస్తూ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డికి దరఖాస్తును అందజేయాలంటూ తెలిపారు. వెంటనే ఈ విషయంపై స్పందించి మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అందరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ స్పందిస్తూ నిరుద్యోగ మైనారిటీల అందరిని గుర్తించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మైనారిటీల సంక్షేమం కోసం అధికార పార్టీ ప్రచారాలకే పరిమితమైందని ఆరోపించారు.

## ఆర్యవైశ్యుల అమావాస్య అన్నదానం అభినందనీయం

రాజాపేట, జనవరి 21, ప్రభాతవార్త:



రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద అమావాస్య అన్నదానాన్ని ఆర్యవైశ్యులు కొనసాగించడం అభినందనీయమని పెద్దల జ్ఞాపకార్థం వారు చేస్తున్న ఈ కార్యక్రమం ఆదర్శంగా ఉందని పలువురు కొనియాడారు. శనివారం రాజాపేట శ్రీరామకృష్ణ సాయి మందిరం వద్ద పెద్దల జ్ఞాపకార్థం ఆర్యవైశ్యులు అమావాస్య అన్నదానం నిర్వహించగా పాల్గొన్న పలువురు మాట్లాడి ప్రశంసించారు సుమారు 60 మంది దాతలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కాగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులు అన్నదానంలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయంలో పలువురు ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

## విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన డాక్టర్ మంచాల శ్రీనివాసులు

రాజాపేట, జనవరి 21, ప్రభాతవార్త: రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 1984/ 1985 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థి హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు విద్యార్థులకు ప్రేరణ ఉపన్యాసం చేశారు.



ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందని, చదువును అశ్రద్ధ చేయకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అది రోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు పిడి గువ్వల రాములు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఘమాస్య జాతర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో మాఘమాస్య సందర్భంగా గంగమ్మ తల్లి ,మడేళ్వర స్వామి,రామప్ప రామలింగశ్వర జాతరలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండురి రవిందర్,టిఎస్‌పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ హజరయ్యారు.అనంతరం అలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మానేరు తీరంలో గంగమ్మ జాతర,మానేరు ఒడ్డున మడేలేశ్వర స్వామి,బైపస్ రోడ్డులో రామప్ప రామలింగ్వేర స్వామి జాతరలలో ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. . ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు

*చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త*



రోడ్లపై వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా రాకపోకలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర కెవి.విజయ్‌కుమార్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిసనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాస్, భువనగిరి ట్రాఫిక్ ఎసిపి సైదులు సూచనల మేరకు శనివారం పట్టణంలోని తంగడపల్లి రోడ్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ పేట్లు లేకుండా తిరుగుతున్న 48 వాహనాలను పట్టుకుని కేసులు బుక్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పద్ధతిలో నెంబర్ ప్లేట్లు ఉంచుకునేలా వాహణ దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. జనవరి 1వ తేదీ నుంచి నేటి వరకు 420 మంది వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేని వాటిని గుర్తించి వారికి జరిమానా విధించి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రతి వాహన దారుడు వాహనాలకు సరిగ్గా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ పి.జానయ్య, ఎఎస్ఐ ఇద్దయ్య, ట్రాఫిక్ పోలీసులు తదితరులున్నారు.

## బొడ్రాయి పండుగపై సర్పంచు సమీక్ష

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 21 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మేజర్ గ్రామ పంచాయతీలో బొడ్రాయి పండు గ నిర్వాహణపై గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి బొడ్రాయి వద్ద సర్పంచు చికిలమెట్ల శ్రీహరి శనివారం సమీక్షించారు. బొడ్రాయి పరిసర వార్డుల్లో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించారు. గ్రామ ప్రజలు, అఖిలపక్షం సూచన మేరకు ఏప్రిల్, ఆగస్టు మాసాల్లో అనుకూలమైన సమయాన్ని చూసి నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలన్న అభిప్రాయం వ్యక్తం చేయడంతో పనులు చేపట్టేందుకు ప్రణాళికను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు ఉప్పరమోని సంజీవ, వార్డు సభ్యులు వంగరి రఘు, జక్కిడి రాజు, బానోతు బాలక్రిష్న, తెలంగాణ భిక్షం, చిలువేరు అంజయ్య, సారాల యాదయ్య, మొగుదాల సత్తయ్య, మందుగుల బాలక్రిష్ణ, పాలకుర్ల సతీష్, పాలకుర్ల యాదయ్య, ఉప్పల శ్రీను, విడం సాయి, చిలువేరు శంకర్ తదితరులున్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 21 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు బీమిడి మాధవరెడ్డి నూతన సం.ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గడ్డం రాజు, మండల గౌరవ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, మండల అధ్యక్షులు ఎస్‌కె.పాషా, కోశాధికారి శంకర్, మండల ఉపాధ్యక్షులు చర్ల మహేష్, కొండ శ్రీకాంత్, గంగాపురం సాయి, మందుగుల సాయికిరణ్, వావిళ్ల నాగరాజు, వీరమల్ల శ్రావణ్, బొంగు మధు, దుర్గి శ్రీను తదితరులున్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

*చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీమిడి మాధవరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండో సారి మండల అధ్యక్షునిగా తోర్పునూరి సాయిలు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సుక్క స్వామి, కోశాధికారిగా వనం ఋషి, ఉపాధ్యక్షులుగా తమ్మకొండ నవీన్‌కుమార్, గంగాపురం కాటం రాజు, సమాయ కార్యదర్శిగా కత్తుల ప్రవీణ్, రాఘవేంద్రలు ఎన్నిక కాగా, సభ్యు లుగా వరికుప్పల మహేష్, రాజపేట శివకుమార్, కృష్ణ, నవీన్, నరేష్, గౌరవ అధ్యక్షునిగా విశ్వనాధ్ చంద్రశేఖర్, చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి, ఊడుగు రమేష్, కందగట్ల కృష్ణ, తోర్పునూరి మల్లేశం, కత్తుల రవి, భారత మధులు ఎన్నికయ్యారు. సమావేశంలో జక్కా చలమందారెడ్డి, నందగిరి పరమేష్, కానుగు వెంకటేశం, బాలనర్సింహా, నల్లంకి మహేష్, నాని, రామకృష్ణ తదితరులున్నారు.

## వరి సాగులో కలుపు నిరవాణ చర్యలు చేపట్టాలి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 21 ప్రభాతవార్త*



వ్యవసాయ సాగులో నాట్లు వేసి 20 రోజులు కావస్తున్న తరుణంలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం నారాయణ పురంలో వరి పంటలను సందర్శించారు. వరి పంటలకు సోకిన తెగుళ్లు, కలుపు నివారణ తదితర సస్యరక్షన చర్యలను వివరించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి జనవరి 21 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త*



ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, కౌలుదారుల రాష్ట్ర నాయకులు దుగ్గి బ్రహ్మం అన్నారు. శనివారంపట్టణంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర ్భంగా రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తమకు సన్న యూరియ పొలంలో చల్లాలంటే ఇబ్బందిగా ఉందని,దొడ్డుయూరియా అయితే చల్లడానికి అనువుగా ఉంటుందని అన్నారు. స్థానిక పిఏసిఎస్ కేంద్రం, ఎరువుల దుకాణంలో దొడ్డు యూరియ అందుబాటులో ఉంచాలనా ్నరు. ఈ కార్యక్రమంలో పాశం వీరబాబు, రేపాకుల మురళి, వెంకటనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికసంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలి

*కోదాడటౌన్ జనవరి 21 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 15 నుండి 18 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు దేశవ్యాప్తంగా 660 మంది ప్రతినిధులు హాజర వుతున్నారన్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తున్నామన్నారు. నిరుద్యోగయువత కు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన




బిజెపి ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ ్వకపోను ఉన్న ఉద్యోగాలు రద్దు చేస్తుందన్నారు. రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీకి వేలాది మంది కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ వ్యవ సాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి ైదులు, రాష్ట్ర కమిటి సభ్యులు వెలిది పద్మావతి,కొదమగుండ్ల నగేష్, రైతుసంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంక టేశ్వరరావు, సిఐటియుజిల్లా కమిటి సభ్యులు ఎం.ముత్యాలు, కార్మిక సంఘం జిల్లా ఆఫీస్‌బేరర్స్ పి.హుస్సేన్, సిరికొండ శ్రీను,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జానయ్య, వెంకటేశ్వర్లు, షేక్ పటాన్ మహాబూబ్‌అలీ, ఎం.లక్ష్మి, బచ్చలకూర రామ్‌చరణ్, దోసపాటి భిక్షం, ఆర్.సూర్యనారాయణ, గోపయ్య, విజయ, మట్టేష్, ధనుంజయ్, హర్యానాయక్, సైదులు, లింగయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా

*నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త*

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్ అనే యువకుడు అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ బిజెపి నికరేకల్ నియోజకవర్గ బిజెపి నాయకులు చేపూరి రవీందర్ వెంకటేశ్ పార్ధివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయల ఆర్ధిఖ సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు కొరివి శంకర్, బూత్ అధ్యక్షుడు అంతటి రవి, యువ నాయకులు ఎరుకొండ వేణు, గట్టిగుండ్ల శివ గంధమల్ల శ్రీను, మేకల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సీపీఎం

**చిట్యాలరూరల్, జనవరి 21, (ప్రభాతవార్త):** మండలంలోని వెలిమినేడు గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ఆ గ్రామ వార్డు సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ గ్రామంలోని పలు వార్డుల్లో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సిరిపురం, వెల్లంకి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని, పలు వీధుల్లో రాత్రివేళ విద్యుద్దీపాలు వెలగక పోవడంతో అంధకారంలో ఉంటున్నారు. ఎస్టీ కాలనీలో సీసీరోడ్డు, డ్రైనేజీ లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు, డ్రైనేజీలు, వీధిలైట్లు చేయాలని



కోరారు. వారం రోజులుగా గ్రామంలోని నీటిశుద్ధి యంత్రం పనిచేయడంలేదని, అయినా పాలక వర్గం చర్యలు తీసుకోవడంలేదని వాపోయారు. అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీపీఎం మండల కార్యదర్శిగా ఆరూరి శ్రీను మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగు నీరు రోడ్లపై పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంటింటికి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులను తరలించాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పావయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు దేశబోయిన నర్సింహా, ఎల్లంల బసవయ్య, ఆరూరి దుర్గయ్య, గడ్డం సత్తిరెడ్డి, గడ్డం నర్సింరెడ్డి, నాతి కిరణ్, ఆరూరి నర్సింహా, కొరగొని అంజయ్య, గుర్రం అరుణ్, కూరాకుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటి ఎన్నిక

**చింతపల్లి,21జనవరి,(ప్రభాతవార్త):** దేవరకొండ మాజీ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అంగిరేకుల నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తక్కవర్కింగ్ ప్రెసిడెంట్‌గా తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి నర్సిరెడ్డి, చింతపల్లికి చెందిన కసారపు శ్రీనివాస్, కోశాధికారిగా గడియగౌరారం గ్రామానికి చెందిన గునమోని కొండల్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తీదేదు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్య దర్శులుగా రవీందర్‌గౌడ్, జంగిటి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శ్రీరామదాసు వెంకటా చారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కురుమేటి కృష్ణయ్య, బిసిసెల్ మండల అధ్యక్షుడుగా



మూడిగస్ మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సునీతలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంగిరేకుల నాగభూషణం మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి బాలు నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కారకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలవద్దకు తీసుకెళ్లేం దుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొందూరు భవాని పవన్‌కుమార్, నాయిని మాధవరెడ్డి, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్యగౌడ్, ఎంపిపి యాచారం యాదయ్యగౌడ్, మాజి జెడ్పిటిసి జటావత్ హరినాయక్, కోఆప్షన్ సభ్యులు జాంగీర్, సింగిల్‌విండో చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్ చైర్మన్ నల్ల సుదాకర్‌రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి . సింగిల్‌విండో డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిభిరాలను పర్యవేక్షించాలి

### ....రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**నల్లగొండ ప్రతినిధి,21జనవరి,(ప్రభాతవార్త):** కంటివెలుగు శిభిరాలను ప్రతి రోజు పర్యవేక్షించి సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. శనివారం హైద్రాబాద్ నుండి ఆమె వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి ,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత మహంతి సంబందిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ వెలుగు శిభిరాలను విజయవంతంగా నిర్వ హించేందుకు ఏర్పాటు చేసిన కలెక్టర్లను , సంబందిత అధికారులను అభినం దించారు. రాష్ట్రంలో నిర్వహించిన 2రోజుల క్యాంపులో 11జిల్లాల పరిధిలో 53 శాతం పైగా కళ్లద్దాల పంపిణీ ఆర్డర్ అవసరమయ్యాయని ఆమె తెలిపారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు ,ఉద్యోగులకు , కోర్టు సిబ్బందికి కంటివెలుగు కార్యక్రమం నిర్వహిం చాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తసంబందిత అధికారులతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో



జిల్లాలో 3రోజుల్లో 20628 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 4380మందికి రీడింగ్ అద్దాలు అందించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బు గుప్తా మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి, డిపివో విష్ణువర్ధన్ ,డిఎంహెచ్‌వో కొండల్‌రావు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**నాంపల్లి,21జనవరి, (ప్రభాతవార్త):** విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని రిటైర్డ్ కళాశాల ప్రిన్సిపాల్ రాంశెట్టి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన , ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనపరిచినవారికి బహుమతులు అందజేసి అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో అధ్యాపకులకు సహకరిస్తూ చదవాలని అన్నారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యాక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి శ్రీహరి, అధ్యాపకులు వెంకన్న, రజనీకాంత్, శ్రీనివాసులు, ముత్యాలు, ప్రసన్న, సంపత్ , శిరీష, కృషణ, సైదులు ,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పదేవాలయ శంకుస్థాపన

**చిట్యాల,21జనవరి, (ప్రభాతవార్త):** చిట్యాల పట్టణం శివనేని గూడెం రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రివెనుక గుట్టపైన ఉన్న హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం చేపడుతున్నట్లు దేవాలయ బాధ్యుడు చందా రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి , పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు. శభరిమల సహాయ అర్చకులు ఆచార్య బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూరి, దౌలతాబాద్, వాసుదేవశర్మ, ఆధ్వర్యంలో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దుర్భాషలాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల,21జనవరి, (ప్రభాతవార్త):**



కమీషనర్ ఆహ్వానం మేరకు కంటివెలుగు కార్యక్రమానికి హాజరయిన ధళిత జిల్లా నాయకుడు పోకల దేవదానును దుర్భాషలాడి ఆయన ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారని, ఈ దుర్ఘటన పై అధికారులు విఛారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, వైఎస్సార్ టిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పోకల అశోక్, ఎమ్మార్‌పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్‌మాదిగ, జిల్లా నాయకులు ఎరసాని గోపాల్ మాదిగ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల ఏసురత్నం ఎడ్ల మహాలింగం యాదవ్, మేడి సంతోష్, ప్రజా సంఘాల నాయకులు నిమ్మనగోటి అంజయ్య, ప్రజాపతి షేక్ షరీఫ్‌లు డిమాండ్ చేశారు. చిట్యాల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జాలా కృష్ణయ్య యాదవ్,స్వామి యాదవ్, మాగి నరేష్, పొన్నబోయిన స్వామి ముదిరాజ్, గద్దపాటి రామలింగయ్య, నిమ్మల రాజు గౌడ్, దుద్రవరం ఉపేందర్, సుంచు సైదులు, ఉప్పలపల్లి నగేష్, రెడ్డిమల్ల బాస్కర్, పల్లె రాజేందర్‌గౌడ్, పిల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం

**కేతేపల్లి,21జనవరి,(ప్రభాతవార్త):**



కేతేపల్లి మండలంలోని కొర్ల పహడ్ ప్రైమరీ స్కూల్, గుడివాడ హైస్కూల్, కాసానిగోడు హైస్కూలల్లో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లల అక్రమ రవాణా, లింగవివక్షత, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ శ్రవణ్, హెచ్ఎం , పాఠశాల టీచర్స్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, కాసానిగోడు హెచ్ఎం పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఇందిర, సైదమ్మ, విజయ, సునీత, జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జ్ ఎస్ఐని సస్పెండ్ చేసిన ఎస్పీ

**అడవిదేవులపల్లి,21 జనవరి, (ప్రభాతవార్త):** అడవిదేవులపల్లి మండల ఇన్చార్జ్ ఎస్ఐ రామ్మూర్తిని జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి శనివారం సస్పెండ్ చేశారు. ఎస్పీ ఆదేశాలు లేకుండానే డివిజన్ అధికారులు ఎస్ఐ రామ్మూర్తిని అడవిదేవుల పల్లి ఇన్చార్జ్ ఎస్ఐగా బాధ్యతలు ఇవ్వడంతో తన నోటీసులో లేదని ఆగ్రహంతో ఎస్ఐ రామ్మూర్తిని ఎస్పీ సస్పెండ్ చేశారు.

# అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

**- మున్సిపల్ చైర్మన్**

**చందమళ్ల జయబాబు**

*నేరేడుచర్లటౌన్ జనవరి 21 ప్రభాతవార్త*

అంధత్వ నివారణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. శనివారంనేరేడు చర్ల మున్సిపాల్టీపరిధిలోని మార్కెట్ యార్డులో మూడవరోజు కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్య క్రమం ద్వారా ప్రతి ఒక రికి కంటి చూపుపై భరోసా కల్పిస్తుందన్నారు. ప్రజలు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారి వున్నా నాగిని, ఆప్తమాలిస్ట్ నవ్య, వైద్య సిబ్బంది శ్యాంసుందర్‌రెడ్డి, జిఎం నర్సయ్య పాల్గొన్నారు.

## ఆడపిల్ల లేనిదే మనుగడ లేదుః సర్పంచ్ స్వాతి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:*



ఆడపిల్ల లేనిదే మనుగడ లేదని ఇది అందరూ తెలుసుకోవాల్సిన విషయమని కొత్తపల్లి సర్పంచ్ స్వాతి అన్నారు. శనివారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని హైస్కూల్ లోని బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల బాల బాలికల నిష్పత్తి ఎన్నడూ లేనంతా 1000 మందికి 919 బలికలు మాత్రమే ఉన్నారని, బాలికల పట్ల చిన్న చూపు వారు పుట్టకుండానే చేస్తున్నారన్నారు. ఆడపిల్ల శాతం తగ్గిపోవడం వల్ల సమాజంలో అరాచకాలు ఎక్కువవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగింప చేసి మార్పు తీసుకురావాలని దని కోసం సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.రమాదేవి, షీటీమ్ ఏఎస్ఐ రమణారెడ్డి, బిక్షం, పి.నాగరాజు, సెక్రటరి రియాజ్, పాఠశాల హెచ్ఎమ్ ద్యూన్సీ, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, కుర్మారెడ్డి, హేమలత, బి.సూర్యకాంతం, జ్యోతి, వాని, అంగన్‌వాడీ టీచర్ వజ్రమ్మ, గోవిందమ్మ, సునీత, మంగమ్మ పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజెహెచ్ అధ్యక్షునిగా రాజశేఖర్

*మేళ్ళచెరువు జనవరి 21 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం జరిగిన టియుడబ్ల్యుజెహెచ్– 143 మండలస్థాయి సమావేశంలో మే ళ్లచెరువు మండల టియుడబ్ల్యుజె అధ్యక్షునిగా బుర్రా రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వసుపులేటి రామారావు, ఉపాధ్యక్షులుగా సాతులూరి సురేష్‌చౌదరి, వరగాని నాగరాజు, సహాయ కార్యదర్శులుగా వస్కుల వీర స్వామి, షేక్ అబ్దుల్‌రషీద్, కోశాధికారిగా దారావత్ రవీందర్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు జిల్లా యూనియన్ బాధ్యులు త్రిపురం నర్సి ంహారెడ్డి, సాముల వెంకటరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో స్థానిక జర్నలిస్ట్‌లు ఒరుగంటి నర్సి ంహారావు, సముద్రాల రమణకుమార్, జోగుపర్తి అశోక్, చింతరెడ్డి గోపిరెడ్డితోపాటు అనేకమంది స్థానిక విలేకరులుపాల్గొన్నారు.

## ప్రధానమంత్రి వారియర్స్ వినియోగించుకోవాలి

*తిరుమలగిరి జనవరి 21 ప్రభాతవార్త*

విద్యార్థులలో సృజనాత్మకశక్తి పెంచడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ వారియర్స్ పరీక్షలపై చర్చ కార్యక్రమాన్ని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కడియం సోమక్క ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కడియం రామచంద్రయ్య అన్నారు. మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలలో పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విద్యార్థుల భవిష్యత్ కోసం కృషి చేస్తున్నా రన్నారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, ఎం.యాదగిరి, కొండా సోమయ్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

*నల్లగొండ కల్చరల్21,జనవరి,ప్రభాతవార్త:*



పాలకీడు మండలం గుడుగుంట్ల గ్రామానికి చెందిన రాపోలు మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నేరేడుచర్ల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆయన భార్య సుమలతకు రూ.20లక్షల ప్రమాదబీమా చెక్కు ను రీజనల్ మేనేజర్ కృష్ణమోహన్, బ్రాంచ్ మేనేజర్ ఫణికుమార్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ స్టేట్‌బ్యాంక్‌లో ఖాతా ఉన్న ప్రతి ఒక రు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో భాగంగా ప్రమాద బీమా పాలసీలో చేరి ప్రతి సంవత్సరం రూ.1000లు చెల్లిస్తే ఈ ప్రమాదబీమా పాలసీ వర్తిస్తుందన్నారు. 18 సంవత్సరాల నుండి 71 సంవత్సరాల వరకు ఈ పాలసీకి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్‌కుమార్, ప్రసాద్, మాధవి, సాయి, అంజిరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



*నల్లగొండ కల్చరల్21,జనవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద డ్రైన్ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి. రమణాచారి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మట్టికుప్పలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం ఎన్‌క్యాప్ డ్రైన్‌ను, ఇంటిగ్రేటెడ్ వెజ్ మార్కెట్‌ను పరిశీలించారు. పాతబస్తీ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో చేయాలని సంబందిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ సత్యనారాయణ,మున్సిపల్ ఇంజనీర్ అధికారులు బి.రాములు,అశోక్‌కుమార్, ఎన్. నరసింహ రెడ్డి, ఎసిపి నాగిరెడ్డి, టిపిఎస్ కె. శివ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్. శంకర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం

*చింతపల్లి 21,జనవరి,ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని సూపర్‌వైజర్ సుగుణ అన్నారు. చింతపల్లి మండలంలోని జర్పుల తండా, ఉమంతలపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం సుపోషన్ దివాస్ నిర్వహించారు.బేటి పడావో , బేటి బచావోపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. జర్పుల తండా సర్పంచ్ నిర్మల, స్కూల్ హెచ్ఎం.సైదులు, అంగన్వాడీ టీచర్స్ సరిత పద్మావతి, జయమ్మ, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసులు నమోదు అయిన వాహనాల తరలింపు

*నల్లగొండ కల్చరల్21,జనవరి,ప్రభాతవార్త:*

జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని వివిధ కారణాలతో కేసులు నమోదు అయిన 5 ఫోర్‌వీలర్ వాహనాలు,96 ద్విచక్రవాహనాలు,17 ఆటోలు మొత్తం 118 వాహనాలను జిల్లా పోలీస్ కేంద్రానికి తరలించినట్లు జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాల యజమానులు సంబందిత పోలీస్ స్టేషన్‌లో వాహన డాక్యుమెంట్లను చూపించి తమ వాహనాలు తీసుకెళ్లాలని ,వాహనాల పూర్తి వివరాలను జిల్లా అధికారిక ఫేస్‌బుక్, ట్విట్టర్లలో పొందిపరిచినట్లు తెలిపారు.వాహన యజమానులు రానిచో 6నెలల్లో బహిరంగ వేలం వేయబడుతుందని ఆమె పేర్కొన్నారు.

## మీల్స్ఆన్ వీల్స్

*నల్లగొండ కల్చరల్21,జనవరి,ప్రభాతవార్త:*

లయన్స్ క్లబ్ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజి హాస్పిటల్‌నుండు నిర్వహించబడుతున్నమీల్ ఆన్ వీల్స్‌నేటి 200ల రోజులు పిఊరతన చేసుకున్న సందర్భంగా లయన్స్‌క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా , ఖమ్మం జిల్లాలో ప్రతిరోజు 2వేల మందికి అందించడం జరుగుతుందని, సభ్యుల సహకారంతో ముందుకు వెళుతుందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం వచ్చే సంవత్సరం కూడా కొనసాగిస్తూ బీద ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. మాజి జిల్లా గవర్నర్ గోలి అమరేందర్‌రెడ్డి , కార్యక్రమ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్, జిల్లా నాయకులు దుబ్బాక వెంకటరెడ్డి, కెవి.ప్రసాద్, శివశంకర్, సింహాద్రి, జెల్ల దశరథ,రవీందర్‌రావు,జోన్ చైర్ పర్సన్‌లు గట్టుపల్లి అశోక్‌రెడ్డి, అలుగుబెల్లి ఆదిరెడ్డి, క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ చిలుకూరు, యాదగిరి గోపగోని,సత్యనారాయణ పున్న, సెల్వి యాదవ్, యాదవ్‌కుమార్,గట్టుపల్లి రవీందర్‌రెడ్డి,ఇతర సభ్యులు ,పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాస్రన, సీమంత వేడుకలు

*అడవిదేవులపల్లి, 21,జనవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నల్లమిట్ట గ్రామపంచాయితీ నందు శనివారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, సారిగూడెం గ్రామపంచాయితీ అంగన్వాడీ కేంద్రంలో సీమంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరావత్ సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ ప్రతి గర్భిణి అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని ,ఆరోగ్యలక్ష్మి పథకంతో పాటు ఐరన్ ,క్యాల్షియం టాబ్లెట్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి డెలివరీ గవర్నమెంట్ హాస్పిటల్‌లోనే జరగాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ కిట్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఏఎన్ఎం ఆదిలక్ష్మి, సారిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్, అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి, జ్యోతి ,హెల్పర్స్, గ్రామ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.



## క్యాలెండర్, డైరి ఆవిష్కరణ

*నల్లగొండ అర్బన్21,జనవరి,ప్రభాతవార్త:*

తెలంగాణ గెజిటెడ్ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ మహిళ డిగ్రీ ,ఎన్‌జి కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాం క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరించారు.కళాశాల అద్యాపకులకు సంబందించి న జివోలను ,ముఖ్యమైన సమాచారాన్ని ఈ డైరీలో పొందుపరిచినట్లు జిల్లా కార్యదర్శి సుంకరి రాజారాం తెలిపారు. బాస్కర్‌రెడ్డి రాజశేఖర్, యాదగిరి, సయ్యద్ మునీర్, చంద్రశేఖర్, తండు కృష్ణయ్య, మూల నవీన్‌రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, అంతటి శ్రీనివాసులు,వెంకట్‌రెడ్డి, వి.శ్రీనివాసులు, శ్రీనాథ్‌పటేల్,బాలస్వామి, సీతారాంరాథోడ్, తదితరులు పాల్గొన్నారు

## రైతుల అభివృద్ధిపై అవగాహన

*కేతేపల్లి,21,జనవరి,ప్రభాతవార్త:*



రైతులంతా సంఘంగా ఏర్పడి , ప్రభుత్వ సబ్సీడీలను వినియోగించుకుంటూ ఆర్థికాభివృద్ధిని సాధించాలని గ్రామ సర్పంచ్ బుడుగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతువేదికనందు సర్పంచ్ అధ్యక్షతన సంఘం ఏర్పాటు, ప్రమోషన్ గురించి రైతులకు అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రైతులందరూ ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సీడీలను వినియోగించుకుంటూ పంటల ఉత్పత్తులను దూర ప్రాంతాలకు అమ్మడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు.ఫౌండేషన్ ఫౌండర్, డైరెక్టర్ పంకజ్‌మాల్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు సంఘంగా ఏర్పడగటం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎం. ఉమేష్, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు జి.వెంకటయ్య, చిముట వెంకన్నయాదవ్, అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ స్టాఫ్ శివప్రసాద్, జయంత్ కుమార్, సుష్మ, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా మండలంగా తీర్చిదిద్దుతా

*మునగాల జనవరి 21 ప్రభాతవార్త*




మునగాల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అనా న్నరు. శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారనా న్నరు. గ్రామాలలో సమస్యల పరిషా ్కరం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా ముందుకుపోవాలన్నారు. పనుల్లో అధికారులు అలసత్వం వహించవద్దన్నారు. అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజాప్రతినిధులు గ్రామాల అభి వృద్ధికి బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి బిందు నరేందర్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కృష్ణనాయక్, వైస్ ఎంపిపి పొలిశెట్టి బుచ్చిపాపయ్య, మునగాల గ్రామసర్పంచ్ ఉపేందర్, ఎంపిటిసి ఉప్పల రజిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## దుపహాడ్‌లో పశువైద్య శిబిరం

**పెన్‌పహాడ్, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దూపాడు గ్రామంలో మండల పశువైధ్యాదికారి డా. బాలు శ్రీజ ఆధ్వర్యంలో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులకు గ్రామాల్లో పశుసంపద పాల ఉత్తత్తితో ఆర్దికంగా అండగా నిలుస్తున్నాయని అన్నారు. పశువులు ఈనిన సమయంలో సమీకృత దాణా, ఖనిజ మిశ్రమాన్ని, నీటిని బాగా అందించాలని అన్నారు. ఈ సందర్భంగా 80 పశువులకు సంతాన ఉత్పత్తి చికిత్సలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు యర్రంశెట్టి కిరణ్, జయసుధ, వెటర్నరీ అసిస్టెంట్ స్వరూప్, గోపాలమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ భవనానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలి



*దేవరకొండ, జనవరి 21, ప్రభాతవార్త:*

దేవరకొండలో బ్రాహ్మణ సంఘం భవనానికి దాతలు ప్రభుత్వం సహకరించాలని బ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ వైద్యుల కృష్ణమూర్తి శర్మ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో రామాలయంలో జరిగిన బ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘ భవన నిర్మాణానికి ప్రజాప్రతినిదులు, దాతలు సహకరించాలన్నారు. అనంతరం నూతన కమిటీ అద్యక్షులు, కార్యదర్శులు గారపాటి బాస్కర శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులగా చంద్రయ్య శర్మ, కోశాదికారిగా కోనేటి రవిప్రసాద్ శర్మ, మీడియా కన్వీనర్ గాదే గిరిదర్‌రావు, గౌరవ అద్యక్షులు సత్యనారాయణ శర్మ, ఆర్గనైజేషన్ కార్యదర్శి గంప శశికుమార్ శర్మ, కార్యదర్శి ఉప్పల శ్రీకాంత్, అనంతరం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు వంశీగాద కిషోర్బాయి విశ్వనాథ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయాలి

### సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

*దేవరకొండ, జనవరి 21, ప్రభాతవార్త:*



ప్రజాసమస్యలపై ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, త్యాగాలతో ఏర్పడినది భారత కమ్యూనిస్టు పార్టీ అని దున్నే వాడిదే భూమి అని నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. దేపా సుదర్శన్‌రెడ్డి అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అజయ్‌నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, కౌన్సిల్ సబ్యులు తూం బుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి, పోలే వెంకటయ్య, యాసాని పాండురంగారెడ్డి, ఉప్పునుంతల వెంకటయ్య, కుంబం జయరాములు, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, జూలూరు వెంకటరాములు, నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి

**చిట్యాలరూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** ఆటలు క్రీడాకారుల్లో స్నేహ సంబంధాలు పెంపొందించడంతో పాటు, చక్కని శరీరాకృతి నిర్మాణానికి దోహదపడతాయని గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఎలికట్టె గ్రామంలో ఎలికట్టేశ్వర్ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు ఆయన శనివారం నగదు ప్రోత్సాహకాలతో పాటు ట్రోపిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యులు గొలనుకొండ దశరథ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరిరెడ్డి, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని బిల్యా నాయక్ ఆగ్రహం

*దేవరకొండ, జనవరి 21, ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్‌లో నిర్ణయాలు ఏకపక్షంగా జరుగుతున్నాయని, పార్టీలో లోలోపల ఎవరికి తెలియకుండా కమిటీలు వేయడం సరైనది కాదని టీపీసీసీ మెంబర్ కేతావత్ బిల్యానాయక్ ఆరోపించారు. శనివారం దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీస్తాయని ఆవేధన వ్యక్తం చేశారు. పార్టీలో ఏ సమాచారం తెలియకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ నూతన కమిటీలు ఏర్పాటు చేయడం సరైనది కాదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నామని, అవమానించే విధంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. పార్టీలో ఓ నిర్ణయం తీసుకోవటానికి ముందు నాయకులు కూర్చొని చర్చించాలన్నారు. కానీ అలాంటి చర్చలు లేకుండా పార్టీలో ఏం జరుగుతుందని అనే దానిమీద కూడా తమ సమాచారం అందడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం సంపాదించి అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేయాలని ఆయన గుర్తు చేశారు. కనుక పార్టీలో సమిష్టి నిర్ణయాలే తప్ప ఏకపక్ష నిర్ణయాలకు చోటు ఉంటకూడదన్నారు. వ్యక్తిగతంగా తాము ఎవరికి వ్యతిరేకం కాదని, ఏకపక్షంగా కమిటీలు వేయడం తమకు బాద కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు అంటే ఎంతో గౌరవమని, వారి సలహాలు పార్టీకి చాలా అవసరం అలాంటి కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు లేకుండా పోయిందని మండిపడ్డారు. చివరకు పార్టీ అప్రతిష్ట పాలైతే ఏకపక్షంగా వ్యవహరించే వారే దీనికి బాధ్యులని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వకుండా వివాదంలో తల దూర్చుతూ కమిటీలను నియమించారని బిల్యానాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ప్రతిష్ట కన్నా తన వ్యక్తిగత ఇమేజ్‌ని పెంచుకునే ఎజెండాతో పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అన్ని కమిటీలను రద్దుచేసి అందరి నిర్ణయం ప్రకారమే దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా కొత్త కమిటీలను వేయాలని బిల్యానాయక్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు కూన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జేబీఎం జిల్లా అద్యక్షులు మద్దిమడుగు నెల్సన్, కిరణ్‌నాయక్, హరి నాయక్, జైపాల్ నాయక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబానికి హిజ్రాలు చేయూత

*మోతె, జనవరి 21, ప్రభాతవార్త:*



మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన రమేష్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రమేష్ కుటుంబానికి శనివారం హిజ్రాలు చేయూతనందించారు. హిజ్రాలు 12వేల రూపాయల నగదుతోపాటు, కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేశారు. రమేష్ కుటుంబానికి హిజ్రాలు చేయూత అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సౌజ్య, హిజ్రాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలి

*చిట్యాలరూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం రైతులకు కొత్తగా తెచ్చిన నల్లచట్టాలను దొడ్డిదారిన ప్రవేశపెట్టే ప్రయత్నాలను నిరసనగా రైతుసంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సబ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా నాయకులు అరూరి శ్రీనులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శనివారం రైతు సంఘం గ్రామశాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా రైతులు చేపట్టే ఆందోళనలకు మద్దతుగా మండల కేంద్రంలో రైతులు ట్రాక్టర్ ర్యాలీ తలపెట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం మంగళం పాడుతూ కొత్త విద్యుత్ సంస్కరణలను వేగవంతం చేస్తున్నదని విమర్శించారు. రైతుల పంటకు కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన కేంద్రం ప్రజలపై భారం మోపుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, బెలిజ మల్లయ్య, కందుల అనిత, కురుపాటి లింగయ్య, రూపని రాములు, యాదయ్య, నర్సింహా, మారయ్య, అండాలు, స్వామి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలకులకు తగిన గుణపాఠం చెప్పక తప్పదు

## ప్రజల పక్షాన నిలిచి పోరాడేది కమ్యూనిస్టులే
## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి



మానకొండూర్, ప్రభాతవార్త :

దేశసంపదను కొల్లగొడుతున్న బీజేపీ పాలకులకు గుణపాఠం చెప్పక తప్పదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెంజర్ల, ఖాదరగూడెం, పెద్దూరుపల్లి నిజాయితీగూడెం గ్రామాల్లోని పలు వివిధ పార్టీలనుండి వీడి సీపీఎం పార్టీలో చాడ వెంకట్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అనునిత్య పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పేదలకు అండగా నిలిచేది భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. భారతదేశంలో సీపీఐ 1925 డిసెంబర్ 26న పేద, బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షకుల కోసం ఆవిర్భవించిందని, నాడు దేశానికి స్వాతంత్ర్యం కావాలని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ సీపీఐ అన్నారు. దున్నేవానికి భూమి కావాలని, భూమిలేని పేదలందరికీ భూములు పంపిణీ చేయాలని హైదరాబాద్ సంస్థానంలోని నిజాం నవాబుకు వ్యతిరేకంగా వారి ఆగడాలను ఎండగట్టేందుకు భూమికోసం, భుక్తికోసం దాస్య శృంఖాలల విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుద రైతాంగపోరాటం నిర్వహించిన పార్టీ సీపీఐ అని ఆమహత్తర పోరాటంలో అనేకమంది అసు వులు బాసారని, 10లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సీపీఐదే అన్నారు. ఆపోరాటాల స్పూర్తితో చెంజర్ల గ్రామంలో అనేకమంది కమ్యూనిస్టు యోధులు భూమికోసం, పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఈగడ్డకు ఉన్నదని, ఆపోరాట సమయంలో కొమురయ్య లాంటి నాయకుడు ఈ ప్రాంతంలో హత్య గావించబడ్డ మొక్కవోని ధైర్యంతో ఇక్కడ పార్టీ నిలదొక్కుకొని ఉన్నదన్నారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు సీపీఐ లో చేరడం అభి నందనీయమని వారికి పార్టీ ఎల్లవేలలా అండదండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామనే భ్రమల్లో బీజేపీ ఉందన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడతూ చెంజర్ల గ్రామంలో గుట్ట ప్రక్కనున్న ప్రభుత్వ భూమిని పేదల ఇండ్ల స్థలాలకై పంపిణీ చేయాలని భూ పోరాటం చేసి అనేకమంది పేదలకు ఇప్పించిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. భూ సమస్యలు, ధరణిలో తప్పులు నిరుద్యోగం దళిత బంధు పక్కా ఇండ్లు, రేషన్‌కార్డులు పెన్షన్లు ఇలా అనేక రకాల సమస్యలతో రాష్ట్ర ప్రజానికం కొట్టు మిట్టాడు తున్నారని, సమస్యల పరిష్కారం కోసం సీపీఐ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉధ్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొనగంటి కేదారి, బోయిన అశోక్, బండ రాజిరెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, మండల కార్యదర్శి శ్రీరాముల రామచంద్రం, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాల కార్యదర్శులు పిట్టల సమ్మయ్య, బోయిని తిరుపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కనకం సాగర్, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, సీపీఐ నాయకులు ఎరబోయిన సదయ్య, అంకూస్, సూరం మల్లేశం, గంగిపెల్లి శంకర్, కాంతాల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాసికి దక్కిన అరుదైన పురస్కారం 'ఆచార్య'

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



వైదిక ఆగమాల గురించి తిరుపతిలో జరిగిన సదస్సులో తెలంగాణ నుంచి మడికొండ విజయ్‌శర్మ అరుదైన 'ఆచార్య' పురస్కారాన్ని అందుకున్నారు. వైదిక ఆగమ విభాగం పక్షాన శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వారు తిరుపతిలో జనవరి 19,20 తేదీలలో జాతీయ స్థాయిలో జరిపిన వైదిక ఆగమ స్మార్త సదస్సులో నాలుగు (శైవం, పాంచరాత్రం, వైఖానసం, స్మార్తం) ఆగమలకు సంబంధించి తెలంగాణ నుంచి మడికొండ విజయ్‌శర్మ, ఊటూరి అభిలాష్ శర్మ, దేవగిరి సునీల్ శర్మలు పాల్గొని ప్రసంగించగా మడికొండ విజయ్‌శర్మను గౌరవ 'ఆచార్య' పురస్కారంతో సత్కరించారు. ఆగమ శాస్త్రంలో పిహెచ్‌డి చేసి 12 సంవత్సరాలు వేదాలను అవపాసన చేసి ప్రస్తుతం ప్రతిష్ఠాచారిగా పేరుగాంచిన మడికొండ విజయ్‌శర్మ తన జ్ఞానంతో అనర్గలంగా నాలుగు గంటలు వేదాలపై మాట్లాడి అందరి మన్ననలను పొందడమే కాకుండా 'ఆచార్య' పురస్కారాన్ని దక్కించుకున్నారు. మొత్తం తెలంగాణ నుంచి నలుగురు పాల్గొనగా ఇల్లందకుంట వాసికి 'ఆచార్య' పురస్కారం దక్కడం పట్ల మడికొండ విజయ్‌శర్మను ఇల్లందకుంట దేవాలయ సిబ్బందితో పాటు మండల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలి

## ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు

మానకొండూర్, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం మానకొండూర్ మండలంలోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మానంకొడూర్ నియోజకవర్గ కన్వీనర్ తుంగ ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు వినతి అందజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధతకోసం గత 28సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో రాగానే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 8సంవత్సరాలు గడుస్తున్న మాదిగల ప్రధాన సమస్య అయినటువంటి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్ట బద్ధత కల్పించకపోవడం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మాదిగలను అణచివేసే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బీజేపీ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండాలని లేనియెడల బీజేపీకి రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ చెంచల నవీన్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ లక్ష్మీపురం గ్రామ ఉపాధ్యక్షుడు కొమ్మగండ్ల అనిల్, ఎంఎఫ్‌పీ నాయకులు కె నగేష్, కె లక్ష్మయ్య, ఎంఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా నాయకులు పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని గుండారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు తుర్పాటి సమ్మయ్య శుక్రవారం గుండారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం స్వగ్రామానికి భౌతిక కాయాన్ని తీసుకు రాగా, అక్కడికి మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ హాజరై మృతునికి నివాళి అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిపి రాచకొండ లక్ష్మి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ ధర్నా

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని మానకొండూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మండల బీజేపీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేపట్టారు. అనంతరం మానకొండూర్ ఏఈ ఫఫీ హైమద్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు గడ్డం నాగరాజు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజల రక్తం తాగుతుందని మండిపడ్డారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు కేసీఆర్ ప్రభుత్వం చారన ఖర్చు చేసి అక్రమంగా బారాన దండుకుంటుందని దుయ్యబట్టారు. నేడు విద్యుత్ వినియోగదారుల విషయంలో వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. వేలల్లో వచ్చిన ఏసిడి బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మియాపురం లక్ష్మణాచారి, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు భాషాబోయిన ప్రదీప్‌యాదవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, కిసాన్‌మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, వుషకోయిల శ్రీనివాస్, ఎండి షకిల్, బొడ్డు సాయిలు, కత్తి రాకేష్‌గౌడ్, భామండ్ల రాజు, మడ్డి రాకేష్‌గౌడ్, బీరం రమేష్, కొండ్ర హరీష్, కొండ్ర వరప్రసాద్, అజయ్ లు పాల్గొన్నారు.

# బోరు నిర్మాణం పనులకు భూమి పూజ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో బోర్ నిర్మాణంకు ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసి ఉమా సంపత్, ఉప సర్పంచ్ లింగాల కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ కిషన్‌రెడ్డి, పిడిఓ , ఎంఈవో, ఎఈ రాధ, అన్నవేన సతీష్, ఐట్ల పవన్ కల్యాణ్ తదితరులున్నారు.

# పాత్రికేయులు సమాజాన్ని మేలు కొలుపు దిశగా పని చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సమాజాన్ని మేలు కొలుపు దిశగా పాత్రికేయులు పని చేయాలని తహశీల్దార్ రేవెల్లి వెంకట లక్ష్మి అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్‌తో కలిసి రేవెల్లి వెంకట లక్ష్మి వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తూ పాత్రికేయులు ప్రజల మన్ననలు పొందే విధంగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజేందర్, సీనియర్ అసిస్టెంట్‌లు రవీందర్ రెడ్డి, ప్రభావతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సుకుమార్, ధరణి ఆపరేటర్ వేణు తదితరులున్నారు.

# పంచాయతీ పాలక వర్గాల సంబురాలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని జూలపల్లి, సిద్ధిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శనివారం ఆయా పాలక వర్గాలు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగు పెడుతున్న తరుణంలో కేక్‌లు కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను, ఉప సర్పంచ్‌లను, వార్డు సభ్యులను, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, ఎంపిటిసి అబ్బిడి వినోద, ఆయా గ్రామ సర్పంచ్‌లు బొల్లెపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, ఉప సర్పంచ్‌లు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువకులు



కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త): పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు,యువకులు భారీ సంఖ్యలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ గూటిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసే పలు అభివృద్ధి పనులను సంక్షేమ ఫలాలను చూసి కాంగ్రెస్ పార్టీ నుండి గులాబీ గుడిలోకి చేరారని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిని గులాబి కండువాలను కప్పిసాదరాంగా ఆహ్వానించారు. వీరిలో ముఖ్యులు ఉపసర్పంచ్ మూల కుమారస్వామి,మాజీ ఉపసర్పంచ్ మూల శ్యామల-తిరుపతి,బిజెపి మాజీ వార్డు మెంబర్ ఉయ్యాల చంద్రయ్య, కల్వల కిషన్‌రెడ్డి,మూల శ్రీనివాస్,కల్వల రవీందర్‌రెడ్డి,ఉయ్యాల కుమార్, కల్వల రాజిరెడ్డి,ఉయ్యాల రాజాసాబ్,బొంగోని చిరంజీవి, పంజాల సారయ్య, గొర్రె ఉదయ్ కుమార్, మూల సమ్మయ్య,యువకులు బుర్ర సుమన్‌గౌడ్, మూల రాజు,బీర్ల సంతోష్‌లకు ఈ కార్యక్ర మంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,రైతు బంధు మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష-అనిల్,మాజీ ఎఎంసీ చైర్మన్ లు కొట్టె సుజాత -రవి, రామచంద్రారెడ్డి, సర్పంచ్ నాగార్జున్ రావు,మాజీ సర్పంచ్ కొమురయ్య, ఉయ్యాల ఓదెలు, గ్రామశాఖ అధ్యక్షుడు కెక్కర్ల తిరుపతి,గోపు సతీష్, నాని, సదానందం, కుమార్, రమేష్, రాజు,తిరుపతి, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు తదితరులున్నారు.



# కాండం తొలిచే పురుగు నివారణపై అవగ్రహన

రామగిరి, జనవరి21, ప్రభాతవార్త




మండలంలోని రైతులు యాసంగి సీజన్‌లో సాగు చేస్తున్న వరి పంటల్లో కాండం తొలిచే పురుగు నివారణపై అవగ్ర హనను శనివారం వ్యవసాయాధికారి భూక్య మోహన్ రైతులకు కల్పించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న వరి పంటపొలాల్లో మండల ఏఓ భూక్య మోహన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యాజంగి సీజన్‌లో కొన్నిచోట్ల వరి నారుమడి దశలో, మరి కొన్నిచోట్ల నాటుదశలో మొత్తం పదివేల ఎకరాల వరకు వరిసాగు అయ్యే అవకాశం ఉన్నదన్నారు. అయ్యితే వరిసాగులో కాండం తొలిచే పురుగు ఉధృతతంగా ఉన్నదని తెలిపారు. దీంతో రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. నివారణలో భాగంగా ఎకరాకు నారుమడిలో 800గ్రాముల లేదా కిలో కార్బోఫ్యూరాన్ 3కిలో గుళికలు వేసుకోవాలన్నారు. తదితర వివరాలకు సంబంధిత రైతులు వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు.

# కళ్యాణలక్ష్మి ఆడపిల్లలకి ఒక వరం

**-ఇంటింటికి వెళ్ళి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

ప్రభాతవార్త,గంగాధర. .



ఆడపిల్లల పెళ్ళిలు చేయడానికి ముఖ్యమంత్రి ప్రవేశపెట్ట ఇన కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం లాంటిందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో లబ్దిదారుల ఇంటింటికి వెళ్ళి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. తెలంగాణా వచ్చాకా ఆడబిడ్డలకు ఆపద్బాంధవుడుగా ముఖ్యమం త్రి ఆదుకుంటున్నాడని అన్నారు. సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.7మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు 7లక్షల 8వందల 12రూపాయల చెక్కులు అందించారు.ప్రజల ససంక్షేమంకోసం దళితబంధు ,రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నాడని అన్నారు.

**పంతులుగా మారిన ఎమ్మెల్యే**

గంగాధర మండలం గర్శకుర్తిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రార్థన అబెంబ్లీలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్య యొక్క ప్రావీణ్యతను వివరించారు.పదవ తరగతి గదిలోకి వెళ్ళి పాఠాలు బోధించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లితండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన లోటు లేకుండా చూడాలని సూచించారు. గ్రామంలోని రైతు కుటుంబానికి రైతుభీమా చెక్కును అందించారు.

# జెఎన్‌టీయూలో పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీ

రామగిరి, జనవరి21, ప్రభాతవార్త



మండలంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో జరుగుతున్న పెద్దపల్లి పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీ శనివారం సాగింది. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటినరీకాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో గత 15రోజులుగా పెద్దపల్లి పోలీస్ ప్రెమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగుతున్న విషయం విధితమే కాగా శనివారం ఈపోటీ సెమీఫైనల్‌కి చేరడంతో సెమీఫైనల్ పోటీల్లో పాల్గొన్న సుల్తానాబాద్ జట్టుకి గోదావరిఖని సర్కిల్ జట్టుకి జరుగగా సుల్తానాబాద్ జట్టు గెలిచింది. అలాగే పెద్దపల్లి జట్టుకి గోదావరిఖని టూ టౌన్ బ్యాచ్‌కి జరుగగా పెద్దపల్లి జట్టు గెలిచింది. ఈక్రమంలో సుల్తానాబాద్ జటు నుంచి రాజేందర్‌కి, పెద్దపల్లి జట్టు నుంచి స్వామికి మాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలువగా ఈఇద్దరికి పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ బహుమతులను అందించారు.ఈకార్యక్రమంలో ఏసిపిలు సారంగపాణి, గిరిప్రసాద్, సిఐలు సతీష్, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్, ఎసైలు ఎసై కటికే రవిప్రసాద్, కమాన్‌పూర్ ఎసై మస్తాన్, తదితరులున్నారు.

# నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించడంలో విఫలం

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నుండి రైతుల పంటపొలాలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇంచార్జి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో శనివారం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ గండిపడడం వల్ల దానిని మరమత్తులు చేయడంలో స్థానిక శాసనసభ్యులు నిర్లక్ష్యంతో జాప్యం జరుగుతుందని అన్నారు.10 రోజుల్లో నీరు అందించకుంటే పంటలు ఎండిపోతాయని అన్నారు.వెంటనే పనులు పూర్తి చేయించి నీరు అందించాలని డిమాండ్ చేశారు.ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పాదర్టి నాయకులు రామిడి రాజిరెడ్డి,దుబ్బాసి బుచ్చన్న,రేండ్ల రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు..

# ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

నడిగూడెం, జనవరి 21 ప్రభాతవార్త

ఉపాధి కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఉపాధి పనులు ప్రారంభం కానున్నందున 200 రోజుల పనిదినాలు కల్పిస్తే అదాయ వనరులు సమకూరుతాయన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీ పనులు లేక వలసలు పోతున్నారన్నారు. రోజు వారి వేతనం రూ.600లకు పెంచాలన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జిఓను సవరించాలన్నారు.

# ఘనంగా మాఘమాస్య జాతర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో మాఘమాస్య సందర్భంగా గంగమ్మ తల్లి ,మడేలేశ్వర స్వామి,రామప్ప రామలింగశ్వర జాతరలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్,టీఎస్‌పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ హజరయ్యారు.అనంతరం అలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మానేరు తీరంలో గంగమ్మ జాతర,మానేరు ఒడ్డున మడేలేశ్వర స్వామి,బైపస్ రోడ్డులో రామప్ప రామలింగ్వేర స్వామి జాతరలలో ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. .ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కండేయ సప్తహ మహ యజ్ఞం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని శివ భక్త మర్కండేయ దేవాలయంలో సప్తహ మహయజ్ఞం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్,రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, ముఖ్య అతిథిలుగా హజర్యరు.శివ భక్తి మార్కండేయ జయంతి ఉత్సవాలలో భాగంగా పద్మ నగర్ హనుమాన్ దేవాలయంలో సప్తహ మహ యజ్ఞం హజరయ్యరు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం టిఎస్‌పిటిడిసి చైర్మన్ మాట్లాడుతూ పద్మశాలి అధ్వర్యంలో నిర్వహించే శోభా యత్రలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ నెల 24న మార్కండేమ శోభా యాత్రలో పాల్గొన్నారు. అనంతరం అన్నదన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మంచె శ్రీనివాస్,గోలి వెంకట రయణ, రాజు, భాస్కర్,,తదితరులు పాల్గొన్నారు.

# వరిసాగులో తడి పొడి విధానంపై రైతులకు అవగాహన కలిగి ఉండాలి

**-సిసిఎక్సు సభ్యుడు రమేష్**



ప్రభాతవార్త,గంగాధర.

రైతులు పండించే పంట వరిసాగులో తడి పొడి అవలంబించే విధానంపై అవగాహన కలిగి ఉండాలని సిసిఎక్సు మెంబర్ల రమేష్,మహేష్ అన్నారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీలో సమావేశం చేసుకున్న రైతులకు శనివారం వరి పంట సాగులో తడి పొడి విధానంలో పంటకు నీరు అందించాలని అన్నారు. వరి సాగులో నీటి ఎద్దడి సమస్యని ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు.తక్కువ నీటితో అదిక ఉత్పాదకత సాధించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు.తక్కువ నీటి వినియోగంతో దిగుబడులు తగ్గకుండా మిథేన్‌వాయువు విడుదలను ఆపడానికి పద్మపాని,కోర్‌కార్బన్ సహకారంతో తడిపొడి విధానం అమలు చేస్తున్నారని అన్నారు.తడి పొడి విధానంలో నేల రకం,పరిస్థితి బట్టి 1 నుండి10రోజుల సమయం ఉంటుందని అన్నారు.కార్యక్రమ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఇఓ వేదిక,రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- రామగుండం కమీషనరేట్**

**డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం కమీషనరేట్ డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు, హోంగార్డు సిబ్బందికి శనివారం వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై గౌరవ వందనం స్వీకరించి, అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సార్లు విధి నిర్వహణలో సంతృప్తి, లేదా అసంతృప్తి ఉండటం అనేది పని తీరును



ప్రభావితం చేస్తుందని, ఇలాంటి సందర్భాల్లో, పోలీసు సిబ్బంది మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల తరుచూ తీవ్ర ఒత్తిడికి లోనవుతారని అన్నారు. మొబిలైజేషన్‌లో భాగంగా మానసిక వైద్య నిపుణులు ఎ.విశ్వేశ్వర రావుచే కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు, వారు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఆరోగ్యంతో ప్రశాంత మైన మనస్తత్వంతో విధులు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు ఎ.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసు కోవడం ఈ నాలుగు సూత్రాలు పాటిస్తే ఇప్పుడు వచ్చిన వ్యాధులు, భవిష్యత్‌లో రాబోయే వాధులను అరికట్టవచ్చని పోలీసు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి రామగుండం సుందర్ రావు, ఆర్ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు రాజేష్, ప్రవీణ్, అనిల్, విశ్వజా, శ్రావణి, అమీదా బేగం, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.అర్జున్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త.




ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఎం.అర్జున్ తెలిపారు. శనివారం స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఎం.అర్జున్ పాల్గొని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వారి హక్కులపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారం సులువుగా ఎలా పొందాలనే విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థినులు తాము భవిష్యత్‌లో ఏమి కావాలి, ఎలా ఉండాలి అనేది నిర్ణయించుకొని లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, సమయాన్ని అనవసర పనులకు వృథా చేయరాదని, ఫోన్‌లో ఛాటింగ్, మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తమ సమాచారం తెలియని వారికి షేర్ చేయవద్దని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ సెల్‌ఫోన్‌లో టోల్ ఫ్రీ నెంబర్‌లను కలిగి ఉండి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమావేశానికి హాజరైన అడ్వకేట్‌లు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, మహిళా ఎస్ఐ మౌనిక, అడ్వకేట్ హనుమాన్ సింగ్, డివిఎస్ మూర్తి, కోర్టు సిబ్బంది, విద్యార్థినులు తదితరులున్నారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**- పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షులు గూట్ల రవీందర్**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ఈ నెల 24న పద్మశాలీ ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించ నున్నట్లు సంఘం అధ్యక్షులు గూట్ల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వేముల రాంమ్మూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఐలి రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక సత్తన్న తదితరులు హాజరవుతారని తెలిపారు. పద్మశాలీ కుల బాంధవులందరూ జయంతి వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం దీక్షా స్వీకారోత్స వం ద్వారా నూతన స్కౌట్స్ అండ్ గౌడ్స్ యూనిట్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా శిక్షణ పొందిన పలువురు స్కౌట్స్ అండ్ విద్యార్థులకు జిల్లా సెక్రటరీ జ్యోతి, హెడ్‌క్వ్యాబీ కె.వెంకటయ్య, ఉపాధ్యక్షులు సోమారపు లావణ్య, స్కౌట్స్ కమీషనర్ జొన్నల రవీందర్, ఆర్గనైజింగ్ కమీషనర్ సుందరి తదితరులు బ్యాడ్జీలు, టోపీలు పెట్టి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఇ.సింగమ రాజు, సివి జీవన్ రాజులు స్కౌట్స్ అండ్ గౌడ్స్ అనేది ఒక ఉద్యమం లాంటిదని, దీన్ని ఇలాగే దేశ వ్యాప్తంగా విస్తరించాలని కోరారు. స్కౌట్స్ అండ్ గౌడ్స్‌ని బాల భటులు అంటారని, దీని వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెం శ్రీనివాస్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశ భక్తి, సామాజిక సేవ పట్ల ఆసక్తి, మానసిక, శారీరక, భౌతిక పరిపక్వత కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, పాఠశాల యూనిట్ లీడర్ దాడి స్రవంతి, ప్రిన్సిపాల్ విజయ, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

**ది సోసైటి ఆఫ్‌గాడ్ ఇన్ క్రైస్ట్ ఫౌండర్ బిషప్ డెవిడ్ అధ్వర్యంలో**

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో యెషువా మెస్సియా సంఘం అధ్వర్యంలో ది సోసైటి ఆఫ్‌గాడ్ ఇన్ క్రైస్ట్ వ్యవస్థాపకులు బిషప్ డేవిడ్ అధ్వర్యంలో నిరే పేదలకు ఉలెన్ చెద్దర్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ ముద్దం అంజమ్మ, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం మాట్లాడుతూ ఉన్నదాంట్లో పేదలకు సహాయం చేయటం గొప్ప విషయమని బిషప్ డేవిడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వేల్ఫేర్ అధ్యక్షులు మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీనివాస్, పాస్టర్ నరేష్, నాయకులు మోదుంపల్లి రాజు, అంజిబాబు, శ్రీనివాస్, చిరంజీవి పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ

**మన ఊరు మనబడి పనులపై ఆరా**

చిట్యాలరూరల్, జనవరి 21, ప్రభాతవార్త:

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో మాట్లాడి వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యే తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసారి పదో తరగతిలో శతశాతం ఫలితాల సాధనకు ఇప్పటి నుంచే కృషి చేయాలని, పాఠాలు వింటున్న సమయంలో విద్యార్థులు ఏమైనా సందేహాలు అడిగితే వెంటనే నివృత్తి చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, దేవపాల, కోనేటి కృష్ణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఆవునూరి శ్రీనివాస్ క్యాన్సర్‌తో మరణించగా, ఆయన భార్య స్వప్న, కుమారునికి భద్రత ఎక్స్‌గ్రేషియా నుంచి 7,92,440 రూపాయల చెక్‌ను డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ తన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను అడ్మిన్ డిసిపి అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతోపాటు వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఎఓ నాగమణి, రామగుండం కమీషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరామ్ తదితరులున్నారు.

# కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కారదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో సమావేశ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రంలో నిర్వహించిన రెండు రోజుల క్యాంప్‌లో జిల్లాల పరిధిలో 53శాతం పైగా కళ్లద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని సిఎస్ తెలిపారు. జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని అన్నారు. కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజుల్లో 9800 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి, 1817 మందికి రీడింగ్ కళ్లద్దాలు అందించామని అన్నారు. జిల్లాలో ఉన్న 2 బఫర్ బృందాలను వినియోగిస్తూ ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీసు, కోర్టు సిబ్బందికి ప్రత్యేకంగా క్యాంపులు నియోజక వర్గం వారిగా నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ప్రారంభించిన బిజెపి నేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్‌లో శనివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని, ప్రతీ ఒక్కరూ క్రీడలలో స్నేహభావంతో మెలిగి ప్రతిభను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కర్ర రవీందర్, ప్రసన్న, క్రిష్ణ , బండారు సంతోష్, మొండయ్య, సమ్మయ్య, అన్వర్ ఖాన్ తదితరులున్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణి

కేతేపల్లి,21జనవరి,(ప్రభాతవార్త):



లయన్స్‌క్లబ్ ఆఫ్‌నకిరేకల్ డిస్ట్రిక్ 320ఈ ఆధ్వర్యంలో శనివారం కేతపల్లి గ్రామంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 40మంది 10వ తరగతి విద్యార్థులకు క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్ శెట్టి,మారిడి ప్రేమల సహకారంతో ఆల్పాహారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కందాల వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, యన్నం శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, ఉపాద్యాయులు యనాల నర్సిరెడ్డి, గోవర్ధన , ఉమా, శ్రీలత, శ్రీనివాస్‌రెడ్డి,నాగమణి, క్లబ్ ప్రాథమిక సభ్యులు హాజరయ్యారు.

## జ్ఞానోదయ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థిని పర్రె స్నేహ కిరణ్‌కు ప్రఖ్యాత విద్యా సంస్థ అయిన అకాస్ బైజుస్‌లో జంతు శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా శనివారం కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం జ్ఞాపిక మెమోంటోను అందజేశారు. ఈ మేరకు కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించిన కళాశాల పూర్వ విద్యార్థిని అప్పట్లో మంచి నడివడికతో కళాశాల టాపర్‌గా నిలిచేదని ఆ విధంగా చదువుపై నైపుణ్యత సాధించి ఇప్పుడు ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి విద్యార్థినిని ఇప్పటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహేంధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి సీనియర్ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కుస్థాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు వంగి సాయన్న తల్లి ఇటీవల కాలుకు ఫ్యాక్చర్‌కు గురికాగా బిజెపి రాష్ట్ర కార్గవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌లు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు తెలుసుకుని అధైర్యపడవద్దని తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జెఎన్.వెంకట్, మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపిటిసి శ్రీనివాస్, కార్యకర్తలున్నారు.

## తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలి

### - వైఎస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు



చొప్పదండి ప్రభాతవార్త:

నేటి యువకులుచదువులో రాణించి తల్లిదండ్రుల కన్న కళలను సాకారం చేయాలని చొప్పదండి మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్ అన్నారు. ఈ మేరకు భూపాలపట్నం గ్రామానికి చెందిన మునిగాల అజయ్ కోల్ ఇండియా మైనింగ్ నాగపూర్‌లో టెక్నికల్ ట్రేనిగా ఉద్యోగం సాధించడంతో పలువురు గ్రామస్తులు తల్లిదండ్రుల సమక్షంలో ఆయనను సన్మానించి అభినందించి మాట్లాడారు. పిల్లలు ఎదిగే కొద్ది తల్లిదండ్రులు తమ భారం తగ్గుతుందని బావిస్తారని వారిని అర్థం చేసుకుని ప్రతి యువకుడు ఉద్యోగ సాదనలో సఫలికృతం కావాలని అన్నారు. ఈ సందర్భంగా అజయ్ తల్లిదండ్రులు మునిగాల విజయ లస్మయ్యలను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై కాంగ్రెస్ శ్రేణుల వాఖ్యలు అర్థరహితం

### -సాక్ష్యాధారాలతో ఋజువు చేయాలి
### - బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు హర్ష మురళి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వాఖ్యలు అర్థరహితమైనవని అట్టి అర్థరహిత వాఖ్యలను నిరూపించే సత్తా ఉంటే సాక్ష్యాధారాలతో చర్చకు రావాలే తప్ప నోటికి ఏది వస్తే ఆది మాట్లాడితే కాంగ్రెస్ శ్రేణులను తరిమి కొడతామని బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు హర్ష మురళి హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుపై నియోజకవర్గ ప్రజలకు మంచి అభిప్రాయం ఉందని నాలుగు పర్యాయలు ఏ పార్టీలతో పోటీ లేకుండా ప్రజల ప్రేమాభి మానాలతో భారీ మెజార్టీతో గెలిచారాని అట్టి గెలుపును సహించలేని కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేపై నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఏదైనా ఉంటే నిజాయితీగా రుజువు చేయాలన్నారు. అంతే గాని అర్థరహిత అరోపణలు చేస్తే ప్రజలే కాంగ్రెస్ శ్రేణులకు తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి సంజీవ్, బొల్లం రఘు, సో మిడి రఘు, కోరం నవీన్, రాజేంధర్, బర్ల ప్రదీప్, పొట్ట రేవంత్, ప్రశాంత్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## భాష పండితులకు ఇచ్చిన హామీని సిఎం అమలు పరచాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

భాష పండితులకు ఇచ్చిన హామీని సిఎం అమలు పరచాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖలో ఈనెలలో చేపట్టే బదిలీలు, ప్రమోషన్‌లు అందరితో పాటే భాష పండితులకు కూడా కోర్టు తుది తీర్పులకు లోబడి ప్రమోషన్‌లు చేపట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌లు పని చేస్తే భాష పండితులు మాత్రమే 30ఏళ్ళుగా గ్రేడ్2 గానే వెట్టి చాకిరి శ్రమదోపిడికి గురవుతున్నారాన్నారు. భాష పండితుల పోస్టులు భాష పండితులకే ఇవ్వాలని, భాష పండితుల అప్‌గ్రేడ్ అమలుపరచాలని, అందరితో పాటు భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందలు రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు తులసి శ్రీనివాస్, స్వామి, రజని, పద్మావతి, జ్యోతి, శ్రీనివాస్, నర్సయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ లోన్ యూనిట్లను పెంచాలని మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో మైనార్టీ లోన్ యూనిట్లను పెంచాలని కోరుతూ మంత్రి ఈశ్వర్‌ను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మైనార్టీలు 35 నుంచి 40శాతం వరకు ఉన్న నేపథ్యంలో మైనార్టీ లోన్ యూనిట్లను పెంచుతూ మంజూరు చేయాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మైనార్టీలు పాల్గొన్నారు.

## సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం కల్వల నారాయణ అధికారులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఆర్జీ 1 పరిధిలోని అన్ని విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు క్యాలెండర్లను అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, అధికారులు బాలసుబ్రహ్మణ్యం, ప్రభాకర్, శ్రీనివాస్, రాజం, శ్రావణ్ కుమార్, రాజేష్, వీరారెడ్డి తదితరులున్నారు.

## మృతులకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన టెంట్‌హౌజ్ నిర్వహకుడు బోగ నాగభూషణ ్‌కు చెందిన ముగ్గురు కుమారులుండగా ఇద్దరు కుమారులు బోగ సచిన్(35), బోగ శ్రీనివాస్(33) ఈనెల 8న గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందగా టెంట్‌హౌజ్ యూనియన్ ఆద్వర్యంలో శనివారం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు జాజాల రాజగోపాల్, గంగుల సత్యం, జగదీశ్వర్, కోటగిరి అరుణ్, సాయి, ఆనంద్, వేణు, విజయ్, తులసిరామ్, మతిన్, ఉపేందర్, ఆనంద్, మధు, దినేష్, అరుణ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కు పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పంపిణి చేశారు. ఈ మేరకు చొప్పదండికి చెందిన సామల బిక్షపతికి 39వేల సిఎమ్ రిలిఫ్ ఫండ్ చెక్కునుగంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామం లో ఎమ్మెల్యే నివాసంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహయనిధి నిరుపేదలకు అ వ స్ న వ ా స్ ం గా ఉపయోగపడుతుందని అన్నారు. చొప్పదండి నియోజక వర్గం సిఎమ్ రిలిఫ్ ఫండ్ పంపిణిలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## క్షతగాత్రుడికి చికిత్స అందించి ప్రాణాపాయం జరగకుండా కాపాడిన మేయర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిద్ధిపేట పట్టణ సమీపంలో రాజీవ్ రహాదారి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రునికి చికిత్స అందించి ప్రాణపాయం జరగకుండా స్వతహాగా వైదు ్యడైన రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కాపాడారు. రోడ్డు దాటుతున్న క్రమంలో లారీ ఢీ కొట్టడంతో రెండు టైర్ల మధ్య పడి తీవ్రంగా గాయపడిన ద్విచక్ర వాహన చోదకుడిని అదే దారిలో వెళ్తున్న వారు గమనించి బయటకు లాగారు. అతనికి తీవ్ర గాయాలతో రక్త స్రావం జరుగుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నేపథ్యంలో అదే రోడ్డుపై ప్రయాణిస్తున్న మేయర్ తన వాహనాన్ని ఆపి అతనికి వస్త్రంతో కట్టుకట్టారు. అత్యవసరమైన మందుల కోసం మెడికల్ షాప్‌కు ఒక వ్యక్తిని పంపారు. ఈ లోపు అంబులెన్స్ చేరుకోవడంతో అందులో ఉన్న వైద ్య పరికరాల సహాయంతో అతనికి ప్రాణాపాయం జరగకుండా ఆసుపత్రికి వెళ్లేంత వరకు అంబులెన్స్‌లోనే ఉండి వైద్య చికిత్స అందించి మానవతా హృదయం చాటుకున్నారు.

# మిషన్ భగీరథ ద్వారా ధ్వంసమైన రోడ్లను తక్షణమే పునర్ నిర్మించాలి

**- టిపిసిసి ఉపాధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి**

*కోదాడరూరల్ జనవరి 21 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గవ్యాప్తంగా మిషన్ భగీరథ పైపులైన్ల ఏర్పాటులో ధ్వంసమైన రోడ్లను తక్షణమే పునర్ నిర్మించాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా 118 గ్రామపంచాయితీలు, వాటి పరిధిలోని ఆవాసప్రాంతాలు, కోదాడ మున్సిపాల్టీ పరిధిలోని 35 వార్డులలో మిషన్ భగీరథ పథకం పైపులైన్ల ఏర్పాటు కోసం రోడ్లను తవ్వారని, దీంతో రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయం కావడంతో అనేకచోట్ల ప్రమాదాలు జరిగి



మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పైపులైన్ల కోసం ధ్వంసమైన రోడ్లనుతిరిగి పునర్ నిర్మాణం చేయించాలని కోరారు. అదేవిధంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారి కూడా గుంతలమయమై అస్తవ్యస్తంగా మారిందన్నారు. నిత్యం ప్రజలతో, వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసంకావడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పికిందపడి గాయాలై మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని శనివారం ఒక పత్రిక ప్రకటనలో కోరారు.

# పార్లమెంట్‌లో కనీస వేతన చట్టం అమలు చేయాలి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త*

పార్లమెంట్‌లో కనీస వేతన చట్టం చేయాలని మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గస్థాయి జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కేరళ ప్రభుత్వం మాదిరిగా రూ.800లు రోజు వారికి కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పొద్దంతా కష్టపడిన వ్యవసాయ కార్మికులకు తిండి దొరకడం కష్టంగా మారిందని, సంపద సృష్టిస్తున్న అర్థాకలితో అలమటిస్తున్న పరిస్థితి వచ్చిందన్నారు. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సంక్షేమ పథకాలు వారికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాయని, ఆర్థిక పరిస్థితి లేకపోవడం కారణంగా ఇలు నిర్మించుకోలేదని ఇప్పుడు ఆ స్థలాలను ప్రభుత్వం లాక్కోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా




ప్రధానకార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, గాదె పద్మ, గోవర్ధనమ్మ, సీతారాములు, చిన్న వెంకులు, సైదులు, రమేష్, బిక్షం, గోపి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు లేక ... ప్రయాణీకుల అవస్థ

**రాత్రివేళలో బస్టాండ్‌లోకి బస్సులు రావాలి**

*నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త*

ఒకప్పుడు జిల్లాకే తొలి బస్టాండ్ గా పేరు గాంచినా నేడు కనీసం ప్రయాణీకులకొరకు బస్సులు కూడా లేక దీన స్థితిలో ఉంది నార్కట్‌పల్లి బస్‌డిపో. నల్లగొండ జిల్లాలోని మొట్ట మొదటిగా నెలకొల్పబడిన ఆర్‌టిసి బస్‌డిపోగా చరిత్ర గల నార్కట్‌పల్లి బస్ డిపో ప్రస్తుతం నామమాత్రం బస్సులతో నడుస్తున్న దుస్థితి ఏర్పడింది. బస్ డిపో పరిస్థితి ఇలా ఉండగా రాత్రి వేళల్లో చాలావరకు బస్సులు బస్టాండ్‌కు కూడా రాకుండా బైపాస్‌నుండే వెళ్ళడం వల్ల ప్రయాణీకుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. రాత్రి 8 తరువాత సూర్యాపేట, నల్లగొండ మరియు హైద్రాబాదులనుండి నిత్యం వచ్చే బస్సులు బస్‌డిపోకు రాకుండా వెళుతుండడం వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బ ందులు పడుతున్నారు. రోజు




వేల సంఖ్యలో ప్రయాణీకులు హైద్రాబాదుకు వెళ్తూ ఉంటారు, వారి వారి పనులు ముగించు కుని తిరుగు ప్రయాణంలో నార్కట్‌పల్లికి రావాలంటేనే భయపడుతున్నారు. గతంలో ఆంధ్ర తెలంగాణ అన్ని డిపోల్లో బస్సులు నార్కట్‌పల్లి బస్టాండ్‌కు వచ్చేవి కానీ ఇప్పు రాకపోవడంతో, చిన్నపిల్లల తల్లులు, ఆరోగ్య సమస్యలతో వైద్యం కోసం వెళ్ళిన వారు, ముసలి వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. డ్యూటీలు ముగించుకుని నార్కట్‌పల్లికి వచ్చే వివిధ శాఖల సిబ్బందికి సైతం ఈ తిప్పలు తప్పడంలేదు. రాత్రి వేళల్లో నార్కట్‌పల్లికి చేరాలంటే ఎక్కడో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బైపాస్ మీద నల్లగొండ టికెట్ గాని, సూర్యాపేట టికెట్ గాని తీసుకుని దిగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రయాణీకులు. డిపోను పునరుద్ధరించాలని, రాజధానికి జిల్లా కేంద్రానికి, విజయవాడకు మధ్యలో ఉన్న నార్కట్‌పల్లికి బస్సులు వచ్చే విధంగా ఆర్‌టిసి అధికారులు చొరవ తీసుకోవాలని , ప్రయాణీకులను సమస్యలను పరిష్కరించే విధంగ ఆచర్యలు చేపట్టాలని అధికారులను నార్కట్‌పల్లి మండల, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సామాజిక వ్యవస్థ పై అవగాహన కల్పించాలి

*నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త*



సామాజిక వ్యవస్థపై బాలికలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని సురక్ష దివస్ సందర్భంగా ప్రజ్వల ఎన్జీఓ సంస్థ ద్వారా మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, బాలికల అక్రమ రవాణా, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. సామాజిక వ్యవస్థ, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వారికి చెప్పాలని, విపత్కర పరిస్థితులు ఎదురుపడ్డప్పుడు ఏ విధంగా ధైర్యంగా ఎదుర్కోవాలో వారికి నేర్పాలని కోరారు. ప్రజ్వల ఎన్జీఓ, ఐసిడిఎస్ వారు సమన్వయంతో ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ అస్రఅంజుమ్, గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మా, సాగర్, భీష్మాచారి, గురుకుల ప్రిన్సిపల్ రమ, ప్రజ్వల ఎన్జీఓ సురేష్ కుమార్, సూపర్‌వైజర్‌లు సరిత, అంజమ్మ, సునీత, జ్యోతి, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, గురుకుల పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్**

*మిర్యాలగూడ క్రైం, జనవరి 21 ప్రభాతవార్త*




అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యాన్ని సరఫరా చేసి బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ డిఎఓ రాధకు వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా 463 అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 14వేల 632 మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. వారికి సన్న బియ్యం, సరైన పౌష్టికాహారం అందడం లేదని, మెనూ ప్రకారం భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లకు రావాల్సిన టిఏ డిఎలను తక్షణమే ఇవ్వాలన్నారు. బిల్లులను నెలకు ఒకసారి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, జగన్‌నాయక్, వదూద్, వీరన్న, ఆకాష్, ఉపేందర్, సమద్, కోటేష్ అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ధ్యేయం

**... పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**...... ఎమ్మెల్యే కూసుకుంట్ల**

*నాంపల్లి,21జనవరి, ప్రభాతవార్త*

నియోజకవర్గాల గ్రామాల అభివృద్దే ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రేఖ్యాతండా గ్రామంలో 30లక్షలు, రాజ్యతండా గ్రామంలో 30లక్షలు, ముష్టిపల్లి లో 40లక్షలు ,బండ తిమ్మాపురం లో30లక్షలు,చల్లవాని కుంటలో 25 లక్షలు,సుంకిశాలలో 45 లక్షలు , దేవత్‌పల్లి 50లక్షలు , నామానాయక్ తండాలో 25లక్షలు, పసునూరు గ్రామంలో 60 లక్షలు, తిరుమలగిరిలో 35లక్షలు , మల్లపురాజుపల్లి 40లక్షలు, తుంగపహాడ్ 40లక్షలు,టిపి గౌరారం 30లక్షల వ్యయంతో సిసి రోడ్లు , డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, జెడ్‌పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ఎల్.బి.శాస్త్రీ, ఎంపిడిఓ శేష్‌కుమార్, నాయకులు వేనెపల్లి వెంకటేశ్వర్‌రావు, పోగుల వెంకట్‌రెడ్డి, ఇట్టెం వెంకట్‌రెడ్డి, శీలం మోహన్‌రెడ్డి, పసునూరు జయపాల్‌రెడ్డి, అబ్బాస్ బాబా, నడింపల్లి యాదయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు , తదితరులు పాల్గొన్నారు.

